విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:96 | volume: 1, Issue:96 | మంగళవారం 04 నవంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం



**-సీఎం రేవంత్ రెడ్డి దృఢసంకల్పం...**

**అచ్చంపేట :** శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లిలో నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తల నేతృత్వంలో హెలిబోర్న్ ఏరియల్ ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ సర్వేను హెలికాప్టర్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మీడియాతో సీఎం మాట్లాడారు.రెండు దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తిరిగి ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన తెలిపారు. మిగిలిపోయిన 9.8 కిలోమీటర్ల టన్నెల్ పనుల కోసం శాస్త్రవేత్తలతో పాటు టన్నెల్ నిర్మాణంలో అనుభవం కలిగిన ఆర్మీ అధికారులను చేర్చుకున్నామని వెల్లడించారు. భూగర్భ పరిస్థితులను ఖచ్చితంగా అంచనా వేయడానికి హెలిబోర్న్ సర్వే దోహదపడుతుందని, ఇది 800 నుండి 1000 మీటర్ల లోతులోని రాయి, నీటి ప్రవాహాల స్థితిని ప్రతీ 2.5 మీటర్లకు ఒకసారి గుర్తించగలదని వివరించారు.గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీటిని 3 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో 1983లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు, పదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురైందని ఆయన గుర్తుచేశారు. 44 కిలోమీటర్ల టన్నెల్‌లో 33 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని, మిగతా పనులను ఆధునిక సాంకేతికతతో పూర్తిచేస్తామని చెప్పారు. విద్యుత్ వినియోగం లేకుండా గ్రావిటీ ద్వారా నీటిని తరలించే ఈ ప్రాజెక్టు దేశంలోనే అత్యుత్తమమని అభివర్ణించారు.కృష్ణా నదిపై ఉన్న ఇతర ప్రాజెక్టులు బీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో తెలంగాణ తన నీటి హక్కులను వినియోగించుకోలేకపోయిందని ఆయన విమర్శించారు. "ఇక మేము వెనుకడుగు వేయము. ఎన్ని అడ్డంకులొచ్చినా తొలగించుకుంటూ ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తాం. ఈసారి పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు" అని సీఎం హెచ్చరించారు.ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా సాగేందుకు మార్లపాడు తాండా, కేశీ తాండా, నక్కలగండి తాండా వాసులకు డిసెంబర్ 31 నాటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు అందజేస్తామని హామీ ఇచ్చారు. "నిధులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు, గ్రీన్ చానెల్ ద్వారా మంజూరు చేస్తాం. ఈ ప్రాజెక్టు తెలంగాణ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుంది" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కాంగ్రెస్ సమీక్షా సమావేశం




**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జ్‌లు, బూత్ పరిశీలకులతో ఈ సమీక్షా కార్యక్రమం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వ్యూహాలపై దృష్టి సారించింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు. అదనంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, చైర్మన్‌లు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉప ఎన్నికల నిర్వహణ, బూత్ స్థాయి బలపరిచే చర్యలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశం ద్వారా ఉప ఎన్నికల్లో పార్టీ విజయానికి అవసరమైన వ్యూహరచన, స్థానిక బలహీనతల సవరణ, బూత్ మేనేజ్‌మెంట్ పట్ల నాయకులకు మార్గదర్శకత్వం ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది.

## జూబ్లీహిల్స్‌లో బీజేపీ జోష్ -వర్షాన్నీ తట్టుకుని ప్రచార జోరు



**హైదరాబాద్** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వంలో వర్షాన్ని లెక్క చేయని బీజేపీ కార్యకర్తలు ప్రజల్లో ఉత్సాహాన్ని రగిలిస్తున్నారు. హోరుగా కురుస్తున్న వర్షం మధ్య కూడా పార్టీ జెండాలు, నినాదాలతో వీధుల్లో ఊరేగిన బీజేపీ దళం ప్రజల దృష్టిని ఆకర్షించింది.కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి నాయకత్వంలో ప్రచారం కొనసాగుతుండగా, ఆయనను కలుసుకోవడానికి భారీగా తరలి వచ్చిన జనసందోహం బీజేపీ బలాన్ని చాటిచెప్పింది. వర్షం కారణంగా తడిసి ముద్దయినా, ప్రజలు ఉత్సాహంగా హారతులు పట్టి, కిషన్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు.ప్రచార సభల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ప్రజలకు పార్టీ సంకల్పాలను వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి ప్రాధాన్యతలపై ప్రజలతో నేరుగా మాట్లాడారు. ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన బీజేపీ అభ్యర్థి విజయాన్ని సూచిస్తోందని పార్టీ నేతలు నమ్మకంగా చెబుతున్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రజల ఉత్సాహం, కార్యకర్తల కృషి, కిషన్ రెడ్డి నాయకత్వం కలిపి బీజేపీ గెలుపుకు బలమైన గాలి వీచుతోందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేశాయి.

## పరిశోధన, ఆవిష్కరణలకు కొత్త దిశగా భారత్ అడుగులు



**-ప్రధాని మోదీ...**

**న్యూఢిల్లీ,** దేశంలో సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాలను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన "ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ (ESTIC) 2025" కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, భారత్ వేగంగా ఒక సజీవమైన పరిశోధన, అభివృద్ధి ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తోందని అన్నారు. సైన్స్, విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో ఉన్న ప్రముఖులను ఈ వేదిక ఒక చోటికి తీసుకువచ్చిందని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా రిసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ స్కీమ్ ఫండ్ ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, శాస్త్రవేత్తలు తమ ఆవిష్కరణలకు ఆర్థిక మద్దతు పొందే అవకాశం ఉందని ప్రధాని వివరించారు. భారత యువత సృజనాత్మకత, పరిశోధనా చాతుర్యంతో ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. సాంకేతికత ఆధారంగా "వికసిత్ భారత్" సాధ్యమవుతుందన్న నమ్మకాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.

## మాటలకందని మహావిషాదం..




చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం.. గుండెకన్నీరయ్యే విషాదం.. చూడ్డానికి.. చెప్పడానికి వీలేనంత విచలిత దృశ్యాలు.. బిడ్డలను చెవేళ్ల దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టిస్తోంది.. ఎవరి నిర్లక్ష్యానికో 19 మంది నిండు ప్రాణాలు బలైపోయాయి.. కుటుంబాలకు కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. చేవెళ్ల-మీర్జాగూడ బస్సు-టిప్పర్ ప్రమాద మృతులకు పోస్ట్‌మార్టమ్ పూర్తయింది. 19 మంది మృతదేహాలను వారి వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. చేవెళ్ల బస్సు-టిప్పర్ ప్రమాదంపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేశారు. టిప్పర్ డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు.ఇదిలాఉంటే.. చేవెళ్ల బస్సు ప్రమాదంపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.చేవెళ్ల బస్ ప్రమాదంలో ఇప్పటివరకూ 19మంది ప్రయాణికులు మరణించగా.. మరో ముగ్గురి పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారికంగా వెల్లడించారు అధికారులు. తెల్లవారుజామున 4గంటల 40నిమిషాలకు తాండూరు నుంచి హైదరాబాద్ బయల్దేరిన బస్సులో సుమారు 70మంది ప్రయాణికులు ఉన్నారు. చేవెళ్ల ఇంద్రారెడ్డినగర్ దగ్గరకు రాగానే ఈ ప్రమాదం జరిగింది. స్పాట్‌లోనే 17మంది మరణించగా మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మరో 20 మందికి గాయాలయ్యాయి. వారికి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు.మృతుల కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం తరపున 5లక్షలు, ఆర్టీసీ 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. కేంద్రం నుంచి 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కొనసాగుతుందన్నారు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి. ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతుందన్నారు. నివేదికంగా ఆధారంగా చట్ట ప్రకారంచర్యలు తీసుకుంటామన్నారు.

## అమెరికా ఎయిర్ ఇండియా ఫ్లైట్ మంగోలియాకు మళ్లింపు



**న్యూఢిల్లీ,** శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం మంగోలియా రాజధాని ఉలాన్‌బాటర్‌కు మళ్లింది. ఆదివారం ఈ ఘటన చోటు చేసుకుంది. గాల్లో ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు సమాచారం. ఫ్లైట్ ఏఐ174 బోయింగ్ 777 విమానం ముందస్తు జాగ్రత్త చర్యగా ఉలాన్‌బాటర్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయినట్లు ఎయిర్‌లైన్ సంస్థ ప్రకటించింది. విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది అందరూ క్షేమంగా ఉన్నారని తెలిపింది.శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి మధ్యాహ్నం 2.47 గంటలకు బయలుదేరిన ఈ విమానం, సోమవారం రాత్రి 9.59 గంటలకు ఢిల్లీలో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే సాంకేతిక సమస్య కారణంగా మార్గమధ్యంలోనే దారిమళ్లించాల్సి వచ్చింది.లోపాన్ని పరిశీలించేందుకు ఇంజినీర్లు రంగంలోకి దిగారు. ప్రామాణిక ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఉలాన్‌బాటర్ విమానాశ్రయంలో ప్రయాణికులకు తగిన సౌకర్యాలు, భోజనం అందజేస్తున్నామని ఎయిర్ ఇండియా తెలిపింది.

## ట్యూషన్‌కి వెళ్లిన బాలికపై ముగ్గురు సామూహిక అత్యాచారం




**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ట్యూషన్ కోసం ఇంటి నుంచి వెళ్లిన 14 ఏళ్ల బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. డమ్‌డమ్ ప్రాంతానికి చెందిన ఆ బాలిక ఏడో తరగతి చదువుతోంది. శనివారం సాయంత్రం ట్యూషన్‌కు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరింది. ఈ సమయంలో ఒక పార్క్ వద్ద తెలిసిన వ్యక్తిని కలిసింది. కొద్దిసేపటికే మరో ఇద్దరు వ్యక్తులు అక్కడకు వచ్చారు. ముగ్గురూ కలసి ఆ బాలికను బలవంతంగా ఆటోలో మోతీలాల్ కాలనీలోని ఒక ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ ఆ బాలికపై దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ రాత్రే బాధితురాలు తప్పించుకుని ఇంటికి చేరి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపింది. వెంటనే వారు పోలీసులను సంప్రదించారు. బాలిక ఫిర్యాదుతో పోలీసులు పోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితులుగా సంజు సాహా, విక్కీ పాస్వాన్, రాజేష్ పాస్వాన్‌లను గుర్తించి అరెస్ట్ చేశారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మరింతగా దర్యాప్తు కొనసాగుతోంది.

## అల్వాల్‌లో అభివృద్ధి పనులపై కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 3 మన వార్త:**అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భరతి నగర్‌లో రూ. 17 లక్షల వ్యయంతో



జరుగుతున్న సీసీ రోడ్ పనులను స్వయంగా పరిశీలించి, పనుల నాణ్యతను కాపాడాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే యాదమ్మ నగర్‌లో రూ. 18 లక్షల వ్యయంతో జరుగుతున్న పార్క్ అందాల పనులను కూడా పరిశీలించారు. పార్క్‌ను కాలనీవాసులు విశ్రాంతి, వినోదానికి అనువుగా తీర్చిదిద్దాలని, నిర్దేశిత గడువులో పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ రెడ్డి, లింగా రెడ్డి, మాధవి, విట్టల్ రెడ్డి మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో మహిళా ఓటర్ల మనసు గెలుచుకుంటున్న భూక్య సునీత

**–నవీన్ యాదవ్ విజయం కోసం భూక్య సునీత ప్రచారం...**

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 3 (మనవార్త ప్రతినిధి):**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయంకోసం ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భూక్య సునీత అహర్నిశలూ శ్రమిస్తున్నారు. గత రెండు రోజులుగా ప్రతి కాలనీలో మహిళా ఓటర్లను కలుస్తూ పార్టీ ఆలోచనలు, అభ్యర్థి అభివృద్ధి సంకల్పం వివరించారు. ప్రచార విరామ సమయంలో మంత్రి వాకాటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలసిన భూక్య సునీత, మహిళా కాంగ్రెస్ బలోపేతం, మహిళల సమస్యల పరిష్కార మార్గాలు, గ్రామస్థాయి కార్యకలాపాలపై చర్చించారు. మంత్రి వాకాటి శ్రీహరి భూక్య సునీత కృషిని అభినందిస్తూ, "మహిళా నాయకుల చైతన్యం కాంగ్రెస్ బలానికి పునాది అవుతుంది" అన్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మహిళలతో భూక్య సునీత నిర్వహించిన సజీవ ప్రచారానికి విస్తృత స్పందన లభించింది. నవీన్ యాదవ్ అభ్యర్థిత్వంపై విశ్వాసం పెంచేందుకు ఆమె చేసిన కృషి స్థానిక నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపింది. ఓటర్లలో భూక్య సునీత కృషిపై చర్చ మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు ఆమె చూపుతున్న శ్రద్ధ, సమర్పణ కాంగ్రెస్ శిబిరంలో ఉత్తేజాన్ని రేకెత్తిస్తోంది. నవీన్ యాదవ్ విజయానికి భూక్య సునీత ప్రచారం ముఖ్య బలంగా మారిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## వజ్ర ఎంక్లేవ్ వివాదం: అంబేద్కర్ యువజన సంఘం సాక్ష్యాలతో ముందుకు

**–అంబేద్కర్ నగర్‌లో భూమి వివాదం ఉధృతం బీజేపీపై ఆరోపణలు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 3 మన వార్త:**అంబేద్కర్ నగర్ కాలనీలో భూమి వివాదంపై అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అల్వాల్‌లో ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు



మాట్లాడుతూ. సర్వే నంబర్ 14లో 30 ఫీట్లు రోడ్, సర్వే నంబర్ 15లో 15 ఫీట్లు రోడ్ ఉన్న భూములు టి. నరసింహ రెడ్డి, టి. సీతారాం రెడ్డి,నరసమ్మ, టి. కృష్ణ రెడ్డి వంటి కుటుంబ సభ్యుల పేర్ల పై ఉన్న పట్టాదారుల భూములు అని తెలిపారు. వారు వివరించారు ఆ భూమిలో కొంత భాగం రోడ్డు కోసం ఇవ్వడం జరిగిందని, అనంతరం హరినాథ్ ఆ ప్రాంతంలో ప్లాట్లు విక్రయించి, తనకు నష్టం వాటిల్లుతుందని భావించి, అంబేద్కర్ సంఘానికి 1996 న 2061 గజాల ఖాళీ స్థలాన్ని గిఫ్ట్ డీడ్ రూపంలో అందజేశారని తెలిపారు. అనంతరం 1996 న నోటరీ రిజిస్ట్రేషన్ పూర్తయిందని కూడా పేర్కొన్నారు. సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ. దాదాపు 30 సంవత్సరాల తర్వాత వజ్ర ఎంక్లేవ్ సొసైటీ సభ్యులు తప్పుడు పత్రాలు తయారు చేసి మా సంఘ స్థలంపై హక్కు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పూర్తిగా అబద్ధమని, మా భూమిపై కబ్జా చేయాలనే యత్నమని ఆరోపించారు. అలాగే జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రూ. 13.5 లక్షల రూపాయలు మంజూరు చేసి మూడు మసాలా పనులను పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ, కాంట్రాక్టర్ రాకపోవడం వల్ల ఆ పని రద్దు అయ్యిందని తెలిపారు. సంఘం నాయకులు బీజేపీ పార్టీపై తీవ్రంగా విరుచుకుపడుతూ. బీజేపీ పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజల పట్ల గౌరవం లేదని, తప్పుడు సమాచారంతో ఈటెల రాజేందర్ ని మిస్లెడ్ చేసి అధికారులకు ఒత్తిడి తేవడం తగదని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. భూమికి సంబంధించిన అన్ని పత్రాలు ప్రెస్‌మిత్రులకు చూపించాం. సత్యం మా వైపు ఉందని నమ్మకం అని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రెస్ మీట్లో సి. యల్. యాదగిరి, జి. రాజయ్య, టి. యాదలయ్య, ఢిల్లీ పరమేష్, టి. ఎం. కృష్ణ, కే. చందర్, బి. రామకృష్ణ, చంద్రశేఖర్, షేక్ సాబుద్దీన్, కే. బషీరుద్దీన్, వడ్ల నరసింహ, టి. మల్లేష్, కే. ముత్యాలు, సాకలి లక్ష్మయ్య, ఎల్లమయ్య, రుద్రాణి, సి. ఎన్. జ్యోతి, కే. పద్మావతి, జి. భవాని మల్లమ్మ, విరమణి, సి. ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ విజయరాజు భగవతి గృహప్రవేశానికి హాజరైన రత్నకుమార్



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 3 (మనవార్త):** వార్తా తరంగాలు జాతీయ దినపత్రిక ఎడిటర్ కోటకొండ ఎడ్ల విజయరాజు భగవతి దంపతుల నూతన గృహప్రవేశ వేడుకలు హైదరాబాద్ హనుమాన్ నగర్, కార్మెన్ ఘాట్ సమీపంలోని వైష్ణవి ఎలైట్ అపార్ట్‌మెంట్‌లో శుభంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు వార్తా తరంగాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రత్నకుమార్ మాట్లాడుతూ "మన ఎడిటర్ విజయరాజు భగవతి గారు సత్యనిష్ఠతో, సమాజ సేవ పట్ల ఉన్న అంకితభావంతో జర్నలిజం రంగంలో నిబద్ధతతో ముందుకు సాగుతున్నారు. ఆయన గృహప్రవేశం జరగడం ఎంతో ఆనందంగా ఉంది. కొత్త గృహం ఆయనకు, ఆయన కుటుంబానికి సుఖశాంతులు, ఐశ్వర్యం కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సన్నిహిత మిత్రులు, జర్నలిస్టులు పాల్గొని విజయరాజు భగవతి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పదవివిరమణ పొందిన ఉపాధ్యాయుడికి టిఆర్టిఎఫ్ ఘన సన్మానం



**సిరిసిల్ల, మన వార్త నవంబర్ 03** అక్టోబర్ 31 పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు లక్కే లక్ష్మీ రాజం గారు పదవి విరమణ పొందిన సందర్భంగా టిఆర్టిఎఫ్ టిఆర్టిఎఫ్ తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించి,పదవీ విరమణ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి బోయన్న , నారాయణలు మాట్లాడుతూ.. శ్రీ లక్కే లక్ష్మీరాజం(టిఆర్టిఎఫ్) తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ సిరిసిల్ల మండల అధ్యక్షుడిగా చాలా కాలం పని చేశారని తెలిపారు లక్కే లక్ష్మీరాజం గారు ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్ది ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడం కోసం పరితపించేవాడని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల మండల అధ్యక్షులు పోతుగంటి రమేష్ మరియు తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు బూట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు

## మణుగూరు పార్టీ ఆఫీస్ కాంగ్రెస్ దే వాస్తవం తెలిసీ వక్రీకరిస్తున్నారు: అడప వెంకటరామయ్య



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 3: (మన వార్త ప్రతినిధి )** మణుగూరులో పార్టీ ఆఫీస్‌పై జరిగిన వివాదంపై కాంగ్రెస్ నాయకుడు అడప వెంకటరామయ్య తీవ్రంగా స్పందించారు. "గతంలో ఏ పార్టీ చేసిన రాజకీయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చేయలేదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మీదే ఆరోపణలు వేయడం సరికాదు," అని ఆయన అన్నారు. వెన్కటరామయ్య మాట్లాడుతూ, "మణుగూరులో జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. ఆ ఆఫీస్ మొదట కాంగ్రెస్ పార్టీదే. తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యే రేగ కాంతారావు బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత ఆ ఆఫీసును బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుగా మార్చుకున్నారు. ఇప్పుడు మేము తిరిగి మా హక్కును సాధించుకున్నాం. ఇది అరాచకం కాదు, న్యాయం," అని పేర్కొన్నారు. "మీరు ఒకసారి వెనక్కి చూసి చూడండి ం ఎవరు తప్పు చేశారు? కాంగ్రెస్ పార్టీనా, బీఆర్ఎస్ పార్టీయా? అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ ఎలా అరాచకం చేస్తుంది? ఆ భవనానికి బీఆర్ఎస్ రంగు వేసింది ఎవరు? మేము కాదు. మేము కేవలం మా పార్టీ ఆఫీస్‌ను తిరిగి సాధించుకున్నాం," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా మాట్లాడుతూ, "వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం తగదు. ఎవరు నిజంగా తప్పు చేశారో ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ శాంతి, ప్రజాస్వామ్య మార్గంలోనే నడుస్తుంది," అని స్పష్టం చేశారు. చివరగా వెంకటరామయ్య మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి. నిజం వెలుగులోకి వస్తుంది. జై కాంగ్రెస్%ొ% జై జై కాంగ్రెస్!" అని నినదించారు. నేను పక్క కాంగ్రెస్ పార్టీ కె స్థలం ఇచ్చాను. మా నాన్నగారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం ఇచ్చింది వాస్తవమే.. ఇచ్చిన స్థలంలో పార్టీ కార్యాలయాన్ని నిర్మించారు.. ఎప్పుడైనా ఇదే మాట చెబుతా. బట్టి విక్రమార్క తో కూడా ఇదే చెప్పాను.. స్థలం ధాత పిల్లారిశెట్టి హరిబాబు

## సీఎం రేవంత్ రెడ్డి పై దేశద్రోహి కేసు నమోదు చేయాలి...

**–పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు...**

**చిన్న శంకరంపేట నవంబర్ 3( మన వార్త ప్రతినిధి )**దేశ వ్యతిరేక వ్యాఖ్యలు , భారతీయ ఆర్మీ నీ విమర్శించినందుకు రాష్ట్ర




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని మరియు అతని భారత పౌరసత్వం రద్దు చేయాలని బిజెపి చిన్న శంకరంపేట మండల శాఖ అధ్యక్షుడు పోగుల రాజు డిమాండ్ చేశారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతదేశానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అటు రాహుల్ గాంధీ ఇటు రేవంత్ రెడ్డి భారతీయులను కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని ఇప్పటికైనా ఒక ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న అని తెలుసుకొని మాట్లాడాలని వారన్నారు, భారతదేశంలో పుట్టి భారత సైన్యం మనల్ని రక్షిస్తుంటే దేశంలో క్షేమంగా బతుకుతూ సైన్యాన్ని విమర్శించే విధంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు, ఇప్పటికైనా బేషరతుగా దేశ వ్యతిరేఖ వ్యాఖ్యలపై, అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అదేవిధంగా భారతీయ సైన్యాన్ని విమర్శించినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి శంకర్, మండల నాయకులు నరేందర్ రెడ్డి, మేడి శ్రీను, ఆకుల రాజు, శివ శంకర్, యచం వెంకన్న, బిచ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు,

## రోడ్డెక్కిన ఆవునూర్ రైతులు



**సిరిసిల్ల మన వార్త నవంబర్ 03** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని ఆవునూర్ గ్రామము లో సోమవారం రోజున ఐకెపి సెంటర్ లో ఇప్పటికే రెండు లారీలు నిండి ఉండగా ఏ రైస్ మిల్ కూడా ధాన్యం దించుకోకపోవడం, అలర్ట్మెంట్ లేదు అని సమాధానం ఇవ్వడం ప్రభుత్వం సిగ్గు చేటు, సంబంధిత ఇప్పటికైనా అధికారులు ఎమ్ చేస్తున్నట్టు ఒకవైపు అకాల వర్షాల వల్ల రైతులు ఐకెపి సెంటర్ లలో హరిగోసలు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం దిగివచ్చి ధాన్యం సేకరించే వరకు రైతులు రాస్తారోకోలు చేస్తాం అన్నారు రైతులకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ రైతులతో పాటు కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పొన్నాల సత్యం రెడ్డి, మండల కార్యదర్శి నర్ర ప్రశాంత్ రెడ్డి,బూత్ అధ్యక్షులు మహేష్, గణేష్, శ్రీకాంత్, రాజు, బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నక్కాదాసరి రవి, బాల్ రెడ్డి,సతీష్, రైతులు ధర్నాలో పాల్గొన్నారు.

## నా కొడుకుకు ప్రాణభిక్ష పెట్టండి ఆర్థిక సహాయం కోసం తల్లి ఎదురుచూపులు



**సిరిసిల్ల మన వార్త నవంబర్ 03** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గడప మాధవి – బాలకృష్ణ దంపతులకు ఒక కొడుకు ఒక కూతురు . కొడుకు విగ్నేష్,మహర్షిస్కూల్ లో 6 వ తరగతి చదువుతున్నాడు. విగ్నేష్ కు రెండవసారి లివర్ ఆపరేషన్ ముస్తాబాద్ లోని పీపుల్స్ ఆసుపత్రిలో బుధవారం రాత్రి జరగనుంది. ఈ కుటుంబం వద్ద డబ్బులు లేకపోవడంతో ఆర్థిక సహాయం కోసం తల్లి మాధవి దాతలను కోరుతుంది. ఈ దంపతులకు తల్లి,తండ్రి లేరు. బాలకృష్ణ దంపతులు నిరుపేద కుటుంబానికి చెందినవారు. ఐడియా కంపెనీలో సిమ్స్ సేల్స్ చేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు రెక్కాడితే డొక్కాడని కుటుంబం వీరిది. ఉండడానికి ఇల్లు కూడా లేదు. ఈ క్రమంలో కొడుకు విగ్నేష్ కు 3 సంవత్సరాల వయసులో లివర్ వ్యాధి సోకింది. అప్పుడు వైద్యం కోసం,లివర్ సర్జరీ కోసం దాదాపు 8 లక్షల వరకు అప్పులు చేసి సర్జరీ చేయించారు. మళ్లీ కొన్ని నెలల నుండి విగ్నేష్ అనారోగ్యానికి గురికాగా మళ్లీ వైద్యులు లివర్ ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆపరేషన్ కు 3 లక్షల పైన ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అప్పుడు జరిగిన సర్జరీకి తెచ్చిన అప్పులే ఇంకా 5 లక్షలు ఉ ందని మాధవి రోదిస్తూ తెలిపింది. విగ్నేష్ అనారోగ్యానికి గురికాక ముందు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో అప్పులు చేసి ఇల్లు కట్టుకోవడం జరిగింది. బ్రతకడానికి కష్టంగా ఉండగా సొంత ఇంటి కల నిజమైందని సెల్ఫోన్ సిమ్ములు అమ్ముతూ హెూమ్ లోన్ ఈఎంఐ లు కట్టుకుంటున్నారు. ఈ క్రమంలో విగ్నేష్ కు మళ్ళీ లివర్ వ్యాధి సోకడంతో వైద్య ఖర్చు లేక ఈ దంపతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కొడుకు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలని దాతలను ఈ దంపతులు వేడుకుంటున్నారు. మాధవి సెల్ ఫోన్ పే 9133934308 నెంబర్ కు నేరుగా దాతలు సహాయం అందించాలని కోరుతున్నారు.

## యన్నం వెంకట్రావు మృతదేహానికి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**–డాక్టర్ కోట రాంబాబు...**

**మధిర, నవంబర్3( మన వార్త )**మధిర మున్సిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాతంత్ర సమరయోధులు యన్నం కోటేశ్వరరావు కుమారుడైన యన్నం వెంకట్రావు అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పిఎసిఎస్ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి, ఎర్రగుంట రమేష్, షేక్ సలీం తదితరులు నివాళులర్పించారు

## జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా అందుబాటులో సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు...

**రామాయంపేట నవంబర్ 3( మన వార్త (ప్రతినిధి)**జాతీయ ఆహార భద్రత పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ రైతులకు సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాల పంపిణీ నిర్వహిస్తోంది.



ఈ కార్యక్రమం పర్యవేక్షణలో ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజనారాయణ తెలిపారు,వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయడాన్ని ప్రోత్సహిస్తూ మొక్కజొన్న సాగు విస్తరణకు విభాగం కట్టుబడి ఉందని తెలిపారు. రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో రైతులకు మొక్కజొన్న పంట పై అవగాహన కల్పిస్తూ సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ రైతులకు పంట విత్తనం దశ నుంచి పంట కోత దశ వరకు అన్ని సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించేందుకు సదస్సులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకంతో మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి విత్తనాలను పొందవచ్చు అన్నారు జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ (NSC) రూపొందించిన సీ.టి.4260 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. నాలుగు కేజీల మొక్కజొన్న విత్తనం బ్యాగు ధర రూ.1380 కాగా, రూ.400 సబ్సిడీ , రైతులు కేవలం రూ.980 చెల్లించి విత్తనం పొందవచ్చన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ కుమార్‌తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ప్రయాణం అంటే నరకమే

- వర్షం పడిందంటే చెరువు తలపించేలా రోడ్డు...
- గుంతల రోడ్డు..ఆదమరిస్తే కైలాసం...
- ఇబ్బంది పడుతున్న గ్రామాల ప్రజలు వాహనదారులు...
- రోడ్డు పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న గ్రామాల ప్రజలు...

**దేవరకద్ర,నవంబర్ 03(మన వార్త ప్రతినిధి)**పగలు రాత్రి వేళల్లో ఈ రోడ్డులో ప్రయాణించడం సాహసమేనని,



అడుక్కో గుంత గజానికి గొయ్యి ఈ రోడ్లు మరింత నరకంగా తయారైందని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం ఆజ్జకొల్లు,రామన్ పాడ్ గ్రామాలు మరియు రామన్ పాడ్ ప్రాజెక్టు,ఆత్మకూర్ మండలం వెళ్లే రోడ్లు అధ్వానంగా మరిందని కోరుతున్నారు.గుంతలమయంగా ఉన్న రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు.పెద్దపెద్ద గుంతలు ఉండటంతో వాహనాలు చెడిపోతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.ఈ రహదారిపై ఒకటి,రెండు సార్లు వెళితే నడుము నొప్పులు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.కొంచెం అజాగ్రత్తగా ఉంటే చాలు కైలాసమే ప్రమాదానికి గురి కావాల్సిందే అంటున్నారు గ్రామాల ప్రజలు.ప్రభుత్వాలు మారిన గ్రామాల రూపురేఖలు 70 సంవత్సరాలుగా అభివృద్ధి చెందడం లేదని గ్రామాల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.ఈ నియోజకవర్గం నాయకులు,సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను తక్షణమే నూతన రోడ్డు వేసి బాగు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ప్రతీరోజు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి ఆఫీసులకు,నిత్యావసర సరుకుల కోసం,విద్యార్థులు స్కూల్,కళాశాలలకు,రైతులు ఎరువుల తెలుసుకోవడానికి వెళ్లాలంటే ఈ రోడ్డు మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అందువలన ఆందోళన చెందుతున్నారు.రోడ్డంతా గుంతలమయంగా ఉండటంతో అత్యవసర సమయాల్లో 108 వాహనం రావడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు.మా బాధలు ఎవరికీ పట్టడం లేదని,ఇప్పటికైనా అధికారులు మరియు ప్రభుత్వం స్పందించి తక్షణమే రోడ్డు వేయాలని ప్రజల కోరుతున్నారు.

## పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

**-రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి...**
**-ఈ నెల 20వ తేదీ నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి...**
**-మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 03:**రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల్లో చేప పిల్లల విడుదల పారదర్శకంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. మత్స్య శాఖపై





రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ. ఈ నెల 20వ తేదీ నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల, సరఫరాదారుల, రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు.చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ఈ నెల 14 వ తేదీ వరకు చేప పిల్లల విడుదల కార్యక్రమం పూర్తి చేస్తామని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల అధికారి కిశోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీపీఓ శర్ఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీలో రైన్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనుల ప్రారంభం

**-మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావు ఆధ్వర్యంలో...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 3 మన వార్త :**మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావు నాయకత్వంలో కౌకూర్‌లోని ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీలో 900 డిఐఏ రైన్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు ప్రారంభమయ్యాయి.గత రెండు నెలల



క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా ఆర్మీ ఫైరింగ్ రేంజ్ నుంచి వచ్చిన వర్షపు నీరు కాలనీ ఇళ్ల గోడలు, ఫౌండేషన్‌లకు తీవ్ర నష్టం కలిగించిన విషయం తెలిసిందే. ఈ సమస్యను గుర్తించిన అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామాజిక సేవకుడు తుడిమెల్ల మల్లికార్జున్ కాలనీ వాసులతో కలిసి స్థలాన్ని సందర్శించి, వెంటనే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావుకి వివరించారు.తక్షణ చర్యతో జిహెచ్ఎంసి అధికారులను సంప్రదించి, అవసరమైన పనులను ఆమోదింపజేసి ప్రారంభం అయ్యేలా చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీ అభివృద్ధి కోసం మైనంపల్లి హనుమంత్‌రావు ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తున్నారు. గతంలో బాక్స్ డ్రెయిన్, సీసీ రోడ్లు వంటి పలు అభివృద్ధి పనులు జరగడం ఆయన కృషి వల్లే సాధ్యమైంది అని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సీతారాం, సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ సలాం, ఖాదర్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అస్లాం, శివరాజ్, శ్రీను, అబ్బు, వజాహాద్, నరేష్, బాబా మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-ప్రజావాణికి 149 దరఖాస్తులు...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 03** ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీపృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి? తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 58, డీఆర్డీఓ కు 20, హౌసింగ్ కు 14, ఎస్డీసీకి 11, డీపీఓ కు 7, డీఈఓ 6, డీఎంహెచ్ఓ, సెస్ కు ఐదు చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, డీసీఎస్ఓ, ఎక్సైజ్ ఆఫీసు కు రెండు చొప్పున, డీసీఓ, ఫారెస్ట్ అధికారి, రిజిస్ట్రార్, డీఎస్సీడీఓ, డీవీహెచ్ఓ, డీ ఎం ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు నిరసన సెగ...



**మీర్జాగూడ బస్సు ప్రమాదం వద్ద ఉద్రిక్తత.** ప్రమాద స్థలం వద్దకు చేరుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటు నినాదాలు రోడ్డు నిర్మాణ పనుల్లో ఎందుకు ఆలస్యం చేశారని ఆగ్రహం నిత్యం ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన పోలీసులతో స్థానికుల వాగ్వాదం బస్సును ఇక్కడ నుండి తొలగించవద్దని అని ఆగ్రహం ప్రమాద స్థలం నుండి కారు ఎక్కి వెళ్ళిపోయిన ఎమ్మెల్యే కాలె యాదయ్య.

## ప్రభుత్వ హాస్పిటల్ ప్రసవాలు పెంచండి

**-డిప్యూటీ డి ఎం హెచ్ ఓ...**
**-డాక్టర్ చందు నాయక్...**

**మధిర,నవంబర్3(మనవార్త )**మధిర నియెజకవర్గ పరిధిలో ఉన్న మండల పీహెచ్ సీ లు బనిగండ్లపాడు, దెందుకూరు, మధిర




, మాటూరు పేట, బోనకల్, చింతకాని, ముదిగొండ, వల్లభి తదితర పీహెచ్సి వైద్య అధికారులు, సూపర్ వైజర్ క్, ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు,రైతు వేదిక నందు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ నాయక్ సంపూర్ణముగా వర్క్ రివ్యూ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ ప్రధానముగా మాతా శిశు ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచాలి అని,ప్రతి అర్హత కల్గిన బిడ్డకు సంపూర్ణ సార్వత్రిక వ్యాది నిరోధక టీకాలు డోసులు వారీగా ఇవ్వాలని, షెడ్యూల్ ప్రకారం పనులు లు పూర్తి చెయ్యాలని అదే విధంగా అసంక్రమిక వ్యాదులు క్యాంపులు నిర్వహించాలని,ఆన్ లైన్ 100 పూర్తి చేయాలని, గ్రామీణ ప్రాంత, పట్టణ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర టీబీ యూనిట్ సిబ్బంది కూడపాల్గొన్నారు.

# వ్యవసాయం మార్కెట్ భూ సర్వే...

**- కొలతలు వివరాలు పూర్తిగా వెల్లడించని అధికారులు...**

**దేవరకద్ర,నవంబర్03(మన వార్త ప్రతినిధి)**వనపర్తి జిల్లా మదనాపురం మార్కెట్ కు చెందిన 39,41 సర్వే నెంబర్లలోని భూముల్లో జిల్లా సర్వే అధికారులు సోమవారం నాడు కొలతలు హద్దు బందులు ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ జేకె మోహన్



ప్రకటన ద్వారా తెలిపారు.సర్వే నెంబర్ 39లో 5 ఎకరాల రెండుగుంటలు,41 సర్వే నెంబర్లో మూడెకరాల 22 గుంటలు ఉన్నట్లు గుర్తించారు. భూములను కొలతలు చేసి హద్దు బందులు ఏర్పాటు చేసిన అధికారులు కబ్జా ఎవరు చేశారనేది మాత్రం వెలువరించకుండా వచ్చి చూసి కొలతలు చేసి వెళ్ళామా అన్నట్టుగా ఉందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.జిల్లా సర్వే అధికారి వస్తే వెళ్లి హాజరైనట్లు స్థానిక అధికారుల తీరు ఉందని,పూర్తి వివరాలను వెల్లడించడంలో దాచిపెట్టడం మభ్యపెట్టడం ఎందుకని ఆరోపణలు చేస్తున్నారు.ఏ పనినైనా మధ్యలో వదిలేస్తూ ఉపన్యాస దొరనిగా ఉండొద్దని వలు సంఘాల నాయకులు వెల్లడిస్తున్నారు.

# మత్స్య కార్మిక కుటుంబాల అభ్యున్నతే లక్ష్యం

**–మల్కపేట రిజర్వాయర్ లో ఉచిత చేపపిల్లల విడుదల...**
**–హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 03** కోనరావుపేట మత్స్య కార్మిక కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో మల్కపేట రిజర్వాయర్ లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ప్రభుత్వ విప్






వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు 100 సబ్సిడీతో ఉచిత చేప బిల్లులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నారని తెలిపారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోనికి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 456 చెరువుల్లో రూ. కోటి 78 లక్షల విలువైన 1కోటి 48 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నిర్వహించనున్నామని తెలిపారు. మల్కపేట రిజర్వాయర్లో మొత్తం 7 లక్షల 50 వేల చేపపిల్లలు పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. 80 నుంచి 100 ఎం ఎం సైజ్ ఉన్న 1,74, 674 చేప పిల్లలు పోశారు. మత్స్య కారులకు ఉపాధి కల్పించేందుకు కేజ్ కల్చర్, ఇతర విధానాలు అమలు చేస్తామని వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట మండలంలోని గ్రామాల పొలాలకు సాగు నీరు విడుదల చేశామని గుర్తు చేశారు. మల్కపేట రిజర్వాయర్ పైకి వెళ్లే సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. మత్స్య కార్మికులు ఆర్థిక అభ్యున్నతి. జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మల్కపేట జలాశయంలో 7 లక్షల 50 వేలకు పైగా చేప పిల్లలను విడుదల చేయడానికి సన్నాహాలు చేయడం జరిగిందని తెలిపారు. 100 శాతం సబ్సిడీతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో వచ్చే 10 రోజుల్లోగా చేప పిల్లలను విడుదల చేస్తామని అన్నారు. దీనికోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మత్స్య కార్మికులు ఆర్థిక అభ్యున్నతి సాధించడం కోసం ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, డీఏఓ అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం...

**–వేములవాడ, కోనరావుపేట మండలాల్లో మూడు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 03** వేములవాడ/ కోనరావుపేట, రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్







మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని కాలువలు ఇతర పనులు పూర్తి చేసేందుకు దాదాపు 300 కోట్లు పైగా ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. కపాస్ కిసాన్‌లిలో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, వరలక్ష్మీ, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు లో ఉన్నవారిని బయటకు తెస్తున్న సమయంలో చేవెళ్ల సిఐ కీ గాయం



**మన వార్త ,నవంబర్ 03 :**చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు దగ్గర టిప్పర్ ఆర్టిసి బస్సు ప్రమాదంలో.. ప్రమాదానికి గురైన బస్సులో నుండి తీస్తున్న సమయంలో ఆ హడావిడిలో చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ కు జెసిబి బొక్కెన తగిలి ఎడమ కాలుకు ప్రమాదం జరిగింది.

## నూతన భవన నిర్మాణానికి 58 కోట్లు నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**మధిర,నవంబర్ 3(మన వార్త):** మధిర నియోజకవర్గంలో మధిర,ఎర్రుపాలెం,బోనకల్లు మండల పరిషత్ ల నూతన భవనాల నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి.మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తయారు చేయాలని సంకల్పంతో ఇప్పటికే కోట్ల రూపాయలను వెచ్చించి మధిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న భట్టి విక్రమార్క నూతనంగా మరో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. 58 కోట్ల రూపాయలతో మూడు మండల పరిషత్ నూతన భవనాలు నిర్మాణం త్వరలో చేపట్టనున్నారు. మధిర పరిషత్ భవనానికి 21 కోట్ల రూపాయలు,ఎర్రుపాలెం పరిషత్ భవనానికి 18.75 కోట్ల రూపాయలు, బోనకల్ మండల పరిషత్ కార్యాలయానికి 18.25 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న భట్టి విక్రమార్కకి నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

# భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామివారికి వెండి గజవాహనం సమర్పణ

**–హైదరాబాద్ దాత దంపతుల నుండి 40 లక్షల విలువైన భక్తి సమర్పణ...**

**భద్రాచలం, నవంబర్ 3 ( మన వార్త ప్రతినిధి).**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారికి



సేవలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన భక్తులు శంకర్ నారాయణ, రాజ్యలక్ష్మి దంపతులు శ్రద్ధా భక్తులతో 31 కిలోల వెండితో అద్భుతంగా తయారుచేసిన వెండి గజవాహనాన్ని మంగళవారం ఆలయాధికారులకు సమర్పించారు. ఈ వాహన విలువ సుమారు 40 లక్షల రూపాయలు ఉంటుంది. ఈ సందర్భంగా ఆలయ ఈఓ దామోదర్ రావు స్వహస్తాలతో దాతల నుండి వెండి గజవాహనాన్ని స్వీకరించి స్వామివారికి అంకితం చేశారు. ఈఓ మాట్లాడుతూ భక్తుల నుంచి ఇలాంటివి రావడం ఆలయ మహత్తును మరింతగా పెంచుతుందని, ఈ వాహనాన్ని రానున్న బ్రహ్మోత్సవాలు, వేడుకలు, ఇతర ముఖ్య ఉత్సవాలలో వినియోగించనున్నట్లు తెలిపారు. దాతలు శంకర్ నారాయణ, రాజ్యలక్ష్మి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో సీతారామచంద్రుల అనుగ్రహం కోరుకుంటూ ఈ సమర్పణ చేశామని తెలిపారు. స్వామివారికి అంకితభావంతో చేసినది తమ జీవితంలో గొప్ప భాగ్యంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రతీకాత్మకంగా సమర్పణ చేశారు.

# నిజాయితీ చాటుకున్న మధిర డిపో ఆర్టీసీ సిబ్బంది



**మధిర,నవంబర్ 3(మన వార్త):**టీఎస్ఆర్టీసీ బస్సు ఖమ్మం నుండి సోమవారం మధిరకు వస్తుండగా ప్రయాణికుడు మధిర ఎంప్లాయిస్ కాలనీ చెందిన సజ్జ శోభన్ బాబు ఖమ్మం నుండి మధిరకు ప్రయాణం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తను కూర్చున్న సీటులోనే తన మొబైల్ ఫోన్ మర్చిపోయాడు. బస్సును అత్కూర్ క్రాస్ రోడ్‌లో దిగి వెళ్ళినాడు. బస్సు మధిర బస్టాండ్ కి వెళ్ళిన తర్వాత బస్సులో మొబైల్ ఫోన్ పడి ఉండడం గమనించిన బస్సు కండక్టర్ షేక్ నాగుల్ మీరా ఇ. 827064. డ్రైవర్ ఆర్. శ్రీను ఇ. 827064 మొబైల్‌లోని నంబర్స్ ద్వారా సదరు ప్రయాణికుడికి సమాచారం ఇచ్చాడు. సెక్యూరిటీ సిబ్బంది రాజేష్ సమక్షంలో రూ 18,000/– విలువ గల రియల్ మీ మొబైల్ ఫోన్‌ను సదరు ప్రయాణికుడికి అప్పగించారు. పోయిన తన మొబైల్‌ను తిరిగి అందజేసినందుకు కండక్టర్, డ్రైవర్, డిపో మేనేజర్ డి. శంకర్రావు మధిర డిపో సిబ్బందికి ఈ సందర్భంగా సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలిపారు.

# హరీష్ రావును పరామర్శించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్...




**రామాయంపేట నవంబర్ 3 ( మన వార్త ప్రతినిధి )**మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రామాయంపేట మాజీ ఎంపీపీ, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాదులోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండలమాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎంపీటీసీ ఐలయ్య, కిరణ్,తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడా పోటీలకు ఎంపికైన నిజాంపేట విద్యార్థి...



**నిజాంపేట నవంబర్ 3( మన వార్త ప్రతినిధి)**తూప్రాన్ లోని సోషల్ వెల్ఫేర్ బాలుర స్కూల్ గ్రౌండ్ లో జరిగిన 69వ SGF అండర్ 17 బాల,బాలికల క్రీడల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా రగ్బీ సెలక్షన్స్ లో నిజాంపేట మండల కేంద్రానికి చెందిన విద్యార్థి కార్తీక్ గౌడ్, సెలెక్ట్ కావడం జరిగిందని నిజాంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ పీ.జీ హెచ్. యం జ్ఞానమాల,పి.డి ప్రవీణ్,ప్రకటనలో తెలిపారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు నవంబర్ నెలలో మహబూబాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## రైతులకు అందుబాటులో సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు...



**మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి..** నిజాంపేట మండలం రైతులకు సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు అందించేందుకు అందుబాటులో ఉన్నాయి. కావలసిన రైతులు వ్యవసాయ కార్యాలయానికి వచ్చి తీసుకోలేదు నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి రైతుల సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎఫ్ఎస్ఎం పథకం కింద 7 క్వింటాళ్ల హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను మండలానికి కేటాయించడం జరిగిందని 4kgల పాకెట్ మొత్తం ధర రూ: 1380/–రాయితీ రూ. 400 రైతు చెల్లించవలసిన ధర రూ. 980,అని విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంకు ఖాతా జిరాక్స్ తీసుకొని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏపిఎం...




**నిజాంపేట నవంబర్ 3( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని నంద గోకుల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం అశోక్ సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో వడ్ల తేమ శాతాన్ని పరిశీలించి 15 మ్యాచరు రావాలని రైతులకు సూచించారు. ఈ అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని వరి ధాన్యం తడవకుండా తాత్పత్రిలను అందుబాటులో ఉంచుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి వెంకట రాజు,రవీందర్, ఐకెపి కొనుగోలు నిర్వాహకులు మంగమ్మ,వాణి,రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి బాధ్యతే రోడ్డు భద్రత...

**-రోడ్డు పక్కన పశువులు కట్టేయొద్దు ప్రాణాలు బలి అవుతాయి..**
**-వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి రేపాక ఘటన అందరికీ పాఠం కావాలి..**


**ఇల్లంతకుంట,నవంబర్ 3 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో జరిగిన విషాద ఘటన గ్రామ ప్రజలను కలచివేసింది.రెండు నెలల క్రితం ఒక వివాహానికి వచ్చిన యువకుడు,రేపాక నుండి గుండారం వెళ్తుండగా రోడ్డు పక్కన కట్టేసిన బర్రెను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు.రెండు నెలల పాటు వైద్యం చేసినా ప్రాణం నిలువలేదు.అయినా అదే మార్గంలో కొంతమంది రైతులు ఇప్పటికీ రోడ్డు పక్కనే బర్రెలను కట్టేస్తుండడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.పశువులకు రోడ్డు అనేది తెలియదుఅవి అడ్డంగా వస్తే ప్రమాదం తప్పదు.కానీ మనం మనుషులం,మనం జాగ్రత్తగా ఉండాలి.వాహనదారులు కూడా నిర్లక్ష్యం చేయకుండా,రోడ్డు మీద నడుస్తున్నప్పుడు ఇరువైపులా జాగ్రత్తగా గమనించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.మన నిర్లక్ష్యం ఇంకొకరి కుటుంబంలో కన్నీటి నదులు పారించకూడదు.మనం సురక్షితంగా ఉండి,ఇతరులను సురక్షితంగా ఉంచుదాం..అని వారు పేర్కొన్నారు.రేపాక ఘటన అందరికీ ఒక హెచ్చరికగా మారింది.రోడ్డు పక్కన పశువులను కట్టేయడం మానుకోవాలని,వాహనదారులు భద్రతా చర్యలు పాటించాలని ప్రజలు కోరుతున్నారు.మండలంలోని ప్రతి ఒక్కరూ కూడా ఇట్టి విషయాన్ని ఆలోచించి,రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.



## మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించిన గుండారెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచ్

**-గుండారెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచ్ ఓరుగంటి అశోక్ రెడ్డి...**

**నవంబర్ 03 ,కోహెడ మన వార్త ప్రతినిధి** : మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ ఇటీవల మరణించడంతో హైదరాబాద్ లోని కొకపేటలో వారి యొక్క నివాసానికి వెళ్లి తాజా మాజీ సర్పంచ్ ఎమ్మెల్యే హరిష్ రావు ని పరామర్శించి వారి యొక్క తండ్రి చిత్రపటానికి పూల మాల ఘన వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు..



## కదలని గ్రామ పంచాయితీ ట్రాక్టర్ పేరుకుపోయిన చెత్త

**-ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు....**

**పెబ్బేరు.నవంబర్03 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మండల పరిధిలోని కొత్త సూగూర్ గ్రామంలో గత నెల రోజులుగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు డ్రైవర్ లేకపోవడంతో గ్రామంలో వీధుల్లో, రోడ్ల వెంబడి, ఇండ్ల వద్ద చెత్త పేరుకుపోతుందని గ్రామస్తులు వాపోతున్నారు.కొందరు చెత్తను రోడ్ల సమీపంలో పడేస్తుండడంతో దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామంటున్నారు.గ్రామ సెక్రెటరీ కి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.చెత్త తీసుకెళ్లే ట్రాక్టర్ రాకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోయి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.దీంతో తమకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.ఇప్పటికైనా గ్రామ సెక్రెటరీ, గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ట్రాక్టర్ కు డ్రైవర్ ను ఏర్పాటు చేసి చెత్తను సేకరించి ఇబ్బందులు తీర్చాలని కొత్త సూగూర్ గ్రామస్తులు కోరుతున్నారు.




# క్వింటాల్ పత్తి 7150 పలికింది...

**జమ్మికుంట,నవంబర్ 03( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ కు పత్తికి సోమవారం రూ 7,150 పలికింది.150 వాహనాలలో 1197 క్వింటాల పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.మోడల్ ధర రూ 6,800, కనిష్ట ధర రూ. 6000 పలికింది. సంచులలో పత్తిని 09 మంది రైతులు 12 క్వింటాలు విక్రయానికి తీసుకొని వచ్చారు. గరిష్ఠ ధర రూ 6,500, మోడల్ ధర రూ 5,500,కనిష్ట ధర రూ 4800 కు వ్యాపారులు కొనుగోలు చేశారు.కొనుగోళ్లను మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్నా సదానందం,కార్యదర్శి మల్లేశం పరిశీలించారు.



## ఫీజు బకాయిలు చెల్లించే వరకు కాలేజీల నిరవధిక బంద్

**పెబ్బేరు.నవంబర్ 03 (మనవార్త ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించేంత వరకు కాలేజీల నిరవధిక బంద్ కొనసాగుతుందని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రటరీ జయరామయ్య అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పెబ్బేరు పట్టణంలో తన వీరభద్ర డిగ్రీ కాలేజీని విద్యార్థుల సమక్షంలో బంద్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 3 సంవత్సరాలుగా విద్యార్థుల స్కలర్షిప్, రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకపోవడం వల్ల కళాశాల నిర్వహణ భారంగా మారిందన్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించమని అడుగుతుంటే ప్రైవేటు కాలేజీలపై విజిలెన్సు దాడులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు.కాలేజీలు బంద్ చేస్తే విద్యార్థుల చదువు అర్థాంతరంగా ఆగిపోతందని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు ఎల్లించాలని కోరారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ వినోద్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.




# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం...


**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ...**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 03 (మన వార్త ప్రతినిధి)**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్..తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు,ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## వెయిట్ లిఫ్టింగ్ పోటీలో జమ్మికుంట విద్యార్థికి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం...

**జమ్మికుంట, నవంబర్ 03( మన వార్త ప్రతినిధి):**వెయిట్ లిఫ్టింగ్ పోటీలో పోటీలలో జమ్మికుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించాడు. మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ లో ఇటీవల నిర్వహించిన ఎస్.జి.ఎఫ్ క్రీడా పోటీలలో జమ్మికుంట ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి కె. సాయి శ్రీనిత్ (తొమ్మిదవ తరగతి) విద్యార్థికి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో రెండవ స్థానం లో బహుమతి గెలుపొందాడు.సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది విద్యార్థికి అభినందనలు తెలిపి ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ (బాలురు) ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఆటల కు నిలయంగా మారాయన్నారు.పాఠశాలలో క్రీడా నైపుణ్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తాయని చెప్పారు.కృత్యాలు,ప్రయోగాలు, అన్వేషణల ద్వారా నేర్చుకోవడమే విద్య. క్రీడా విద్య ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసే దిశగా పిడి (ఫిజికల్ డైరెక్టర్) ఎం. ప్రేమలత కృషి చేశారన్నారు.స్పోర్ట్స్ కోటాలో కూడా విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు సిబ్బంది వి.సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, సమ్మయ్య, ప్రభాకర్, యం.శ్రీనివాస్ యేసుమని, వనజ, జ్యోతి, లక్ష్మీ,ఎం.స్వామి, కె. సంపత్,డి.వరదరాజు, రాం. రాజయ్య తదితరులు విద్యార్థి పాల్గొన్నారు.




# భద్రాచలంలో డిసెంబర్ 20 నుంచి ముక్కోటి ఉత్సవాలు ప్రారంభం

**భద్రాచలం, నవంబర్ 3 ( మన వార్త ప్రతినిధి )**శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు డిసెంబర్ 20వ తేదీ నుంచి వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఆలయ ఈఓ దామోదర్ రావు గారు వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 29న సంప్రదాయ ఆచారాల మధ్య ఘనంగా తెప్పోత్సవం నిర్వహిస్తామని, డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని ఆలయ వేదికగా నిర్విఘ్నంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్య వివరాలు: ఉత్సవాల ప్రారంభం: 2025 డిసెంబర్ 20 నుండి ప్రారంభము, దశావతార దర్శనాలు ప్రతిరోజూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దశావతార రూపాల్లో భక్తులకు దర్శనాలు, గోదావరి నదిలో తెప్పోత్సవం, తదుపరి రోజు వైకుంఠ ఏకాదశి ముఖ్యోత్సవము, భక్తులందరికీ స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తారు. రాత్రి 8 గంటలకు రాపత్తు ఉత్సవం జరుగుతుంది. ఉత్సవాల సమయంలో పగల్ పత్త్, రాపత్తు సేవలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం. ఆలయ పరిసరాల అలంకరణ, హంస వాహనంపై తెప్పోత్సవము భక్తులకు దర్శన భాగ్యం కల్పించుట జరుగుతుంది అని కార్యనిర్వాహణ అధికారి తెలియజేసారు.



## కార్తీక సోమవారం త్రయోదశి శివయ్య సన్నిధిలో బిక్ష మా స్వాములు చేసుకున్న అదృష్టం

**-ఉమా శంకర్ రెడ్డి గురు స్వామి...**

**చేవెళ్ల : నవంబర్ 3 ( మన వార్త ప్రతినిధి)** పావన కార్తీకమాసం త్రయోదశి శుభ సోమవారంరోజు ఉదయాన్నే మన గురుస్వామి మహా పాదయాత్ర బృందం కర్ణాటక రాష్ట్రం గుంజూరు నుండి బయలుదేరి తమిళనాడు రాష్ట్రంలోకి ప్రవేశించి హొసూర్ జిల్లాలో ఉన్న నల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ప్రసన్న పార్వతాంబ సమేత దేవరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మధ్యాహ్నం భిక్ష కార్యక్రమం కోసం ఆగడం జరిగింది. గత నెల 17వ తారీకు రోజు చేవెళ్ల మండలం కందవాడ గ్రామం నుండి బయలుదేరిన మా మహా పాదయాత్ర ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాలను దాటి ఈరోజు తమిళనాడు రాష్ట్రంలో ప్రవేశించిన మన గురు స్వామి మహా పాదయాత్ర బృందానికి మొహీనాబాద్ మండలం ఎత్మర్ పల్లి గ్రామానికి చెందిన పి లక్ష్మమ్మ వీరి కుటుంబ సభ్యులు విజయ పాల్ రెడ్డి వారి ధర్మపత్ని జయమ్మ ప్రవీణ్ రెడ్డి వారి ధర్మపత్ని మమత వీరి కుమారులు రేవంత్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, నవీన్ రెడ్డి, ధర్మపత్ని విజయలక్ష్మి వీరి కుమార్తె అనఘ వల్లభ రెడ్డిలు ఈ రోజు స్వాములకు అన్నప్రసాద సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ గత 17 రోజులుగా ఎటువంటి ఆటంకాలు లేకుండా రెండు ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాలు దాటుకుని ఈరోజు తమిళనాడు రాష్ట్రంలోకి ప్రవేశించిన మన గురుస్వామి మహాపాదయాత్ర బృందంనికి శుభ కార్తీకం శ్రీ పరమేశ్వరునికి ఎంతో ఇష్టమైన త్రయోదశి తిథి సోమవారం రోజున తమిళనాడు రాష్ట్రం నల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ప్రసన్న పార్వతాంబ సమేత దేవ రాజేశ్వర స్వామి ఆలయంలో స్వాములకు అన్నప్రసాద సేవ భాగ్యం కలగడం ఎంతో అదృష్టమని మరి ఇంతటి భాగ్యాన్ని పొందిన నాకు అత్యంత ఆప్తుడు సోదర సమానుడు అయినా ప్రవీణ్ రెడ్డి స్వామి కుటుంబ సభ్యులందరి పైన శ్రీశ్రీ ప్రసన్న పర్వతం దేవ రాజేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులతోపాటు శ్రీ అయ్యప్ప స్వామి వారి చల్లని దీవెనలు ఎల్లవేళలా ఆ కుటుంబంపై ఉండాలని స్వతహాగా శ్రీ శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారి భక్తుడైన ప్రవీణ్ స్వామి కుటుంబ సభ్యులందరికీ శ్రీ శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారి దివ్యమైన ఆశీస్సులు వారి పైన సదా ప్రసారించాలని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి సేవలు మరింత భక్తితో శక్తితో పాల్గొనే అదృష్టాన్ని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారు వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో కలకాలం భగవత్ ధ్యానంతో భగవత్ సేవలో గడపాలని మన గురుస్వామి మహా పాదయాత్ర బృందం తరుపున సృష్టి స్థితి లయ కారకుడైన శ్రీ పార్వతీ పరమేశ్వరులను వేడుకొంటూ అన్నదాన ప్రభువైన అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో మా మహాపాదయాత్ర తమిళనాడు రాష్ట్రంలో కూడా ఎటువంటి ఆటంకాలు లేకుండా శ్రీ శ్రీ స్వామి వారి దివ్యదర్శన భాగ్యం వరకు మమ్మల్ని మా వెనకాలే ఉండి ముందుకు నడిపించాలని మాపైన మా కుటుంబ సభ్యుల పైన నిత్యం మా సేవలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరి పైన శ్రీ శ్రీ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నదాన ప్రభువైన అయ్యప్ప స్వామి వారిని వేడుకుంటున్నట్లు ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు నస్కల్ గోపాల్ రెడ్డి స్వామి, ఎనికేపల్లి ముత్యంరెడ్డి స్వామి, వేమారెడ్డి స్వామి, మనసాన్పల్లి సిద్ధు స్వామి, శంకర్ పల్లి రఘురాంరెడ్డి స్వామి, మణికాంత్ రెడ్డి స్వామి, హైతబాద్ మల్లేష్ స్వామి, శ్రీరాంనగర్ రఘురాంరెడ్డి స్వామి, రామంతపూర్ శ్రీకాంత్ రెడ్డి స్వామి, ప్రొద్దుటూరు లక్ష్మారెడ్డి స్వామి, మాసాని గూడెం లక్ష్మణ్ రెడ్డి స్వామి, కాందవాడ రామిరెడ్డి స్వామి, వివిధ గ్రామాల గురు స్వాములు, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.




## టెక్ కంపెనీల్లో కలకలం లక్షకు పైగా ఉద్యోగుల తొలగింపు..!



**ముంబై,** టెక్ రంగంలో మళ్లీ కలకలం రేగింది. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ కంపెనీలు ఉద్యోగులను గణనీయంగా తొలగిస్తున్నాయి. కరోనా మహమ్మారి తరువాత టెక్ రంగం కాస్త కోలుకున్నట్లే కనిపించినా.. ఉద్యోగ కోతలు మాత్రం ఆగడం లేదు. ఈ 2025లోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ టెక్ కంపెనీలు కలిసి 1 లక్ష మందికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు లేఆఫ్స్ ఎఫ్వైఐ నివేదిక వెల్లడించింది. అమెజాన్, ఇంటెల్, నెస్లే, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి.ఇటీవల విడుదలైన ఈ నివేదిక ప్రకారం 2025లో మొత్తం 218 కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకున్నాయి. ఫలితంగా ఈ ఏడాదిలోనే 1,12,732 మంది ఉద్యోగులు లేఆఫ్స్ బారిన పడ్డారు. టెక్ దిగ్గజాలు ప్రస్తుతం వ్యయ నియంత్రణ చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి. కరోనా అనంతరం వ్యాపార మార్పులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత, క్లౌడ్ సర్వీసులు, లాభదాయకత లక్ష్యాలు, అలాగే ఆర్థిక వృద్ధి మందగమనం ఇవన్నీ కలిసి ఉద్యోగాల కోతలకు దారి తీసినట్లు నివేదిక పేర్కొంది.సిలికాన్ వ్యాలీ నుంచి బెంగళూరు వరకు.. ప్రపంచంలోని అనేక టెక్ కంపెనీలు ఉద్యోగులను భారీగా తొలగించాయి. ఇంటెల్ సంస్థ ఈ ఏడాదిలోనే అత్యధికంగా 24,000 మందిని ఉద్యోగం నుంచి తీసేసింది. ఇది ఆ సంస్థ మొత్తం సిబ్బందిలో 22 శాతానికి సమానం. ఇక ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ 14,000 మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించింది. మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్ వంటి కంపెనీలు కూడా వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి.యునైటెడ్ పార్సిల్ సర్వీస్ కూడా వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా 48,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. వీరిలో 34,000 మంది ఆపరేషనల్ సిబ్బంది, 14,000 మంది మేనేజ్మెంట్ రోల్స్‌లో ఉన్న ఉద్యోగులు. అమెజాన్ సంస్థ మరో 30,000 మంది ఉద్యోగులను తొలగించే ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం.ఇక దేశీయంగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కూడా వెనుకబడలేదు. జూలై%-%సెప్టెంబర్ త్రైమాసికంలో సుమారు 20,000 మంది ఉద్యోగులను తొలగించినట్లు సమాచారం. అధికారికంగా మాత్రం 2 శాతం (సుమారు 12,000 మంది) ఉద్యోగులను మాత్రమే తొలగించినట్లు ప్రకటించింది. అయితే, మరింత మంది ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కార్మిక శాఖకు ఫిర్యాదులు కూడా వెళ్లినట్లు తెలుస్తోంది.అయితే ఈ నెగటివ్ పరిణామాల మధ్య కొంత ఊరటనిచ్చే వార్త కూడా ఉంది. మైక్రోసాఫ్ట్ సంస్థ ఏఐ విభాగంలో భారీగా నియామకాలు చేపట్టనున్నట్లు సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. టెక్ రంగంలో కృత్రిమ మేధస్సు ఆధారిత విభాగాల పెరుగుదలతో తిరిగి ఉద్యోగ అవకాశాలు వస్తాయని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం పరిస్థితులు కఠినంగా ఉన్నప్పటికీ.. టెక్ రంగం మరోసారి పుంజుకునే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. "సాంకేతిక పరిజ్ఞానం మార్పులు తాత్కాలిక ఒత్తిడిని తెస్తాయి కానీ, దీర్ఘకాలంలో కొత్త అవకాశాలు సృష్టిస్తాయి" అని నిపుణులు చెబుతున్నారు. టెక్ ప్రపంచం మరోసారి సమతుల్యం సాధించాలంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సస్టైనబుల్ టెక్నాలజీ దిశగా అడుగులు వేయాల్సిందే.

## మార్కెట్లు చికాకులో సూచీలు ఫ్లాట్




**ముంబై,** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఊగిసలాటల నడుమ స్థిరంగా ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు మధ్యలో లాభాల్లోకి దూసుకెళ్లినా, మధ్యాహ్నం మళ్లీ నష్టాలను చవిచూశాయి. చివరి సెషన్‌లో కొంత కోలుకోవడంతో భారీ పతనాన్ని తప్పించుకున్నాయి.ముంబయి స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్ 83,835 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై, ఇంట్రాడేలో 83,609 కనిష్టాన్ని తాకింది. అనంతరం 84,127 గరిష్టానికి చేరి, చివరికి 39 పాయింట్ల లాభంతో 83,978 వద్ద ముగిసింది. మరోవైపు నిఫ్టీ 41 పాయింట్లు పెరిగి 25,763 వద్ద స్థిరపడింది.మార్కెట్‌లో మొత్తం 2,144 షేర్లు లాభపడగా, 1,896 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.6 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.7 శాతం లాభపడ్డాయి.రంగాల వారీగా ఫార్మా, టెలికాం, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు 1 నుండి 2 శాతం వరకు పెరిగాయి. శ్రీరామ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, అపోలో హాస్పిటల్స్, ఎస్‌బీఐ, టాటా కన్స్యూమర్ లాభాలను నమోదు చేశాయి. మారుతి సుజుకి, ఐటీసీ, టీసీఎస్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎల్అండ్‌టీ నష్టపోయాయి.

## వివో కొత్త ఫోన్ లాంచ్ తక్కువ ధరకే హై క్వాలిటీ!




**హైదరాబాద్,** ప్రస్తుతం చాలా వరకు స్మార్ట్ ఫోన్ కంపెనీలు తక్కువ ధరలోనే వాటర్, డస్ట్ రెసిస్టెన్స్ ఫీచర్‌తోపాటు భారీ బ్యాటరీ, మిలిటరీ గ్రేడ్ క్వాలిటీ కలిగిన ఫోన్లను రూపొందించి వినియోగదారులకు అందిస్తున్నాయి. అందులో భాగంగానే వినియోగదారులు కూడా అలాంటి ఫోన్లను కొనుగోలు చేసేందుకే ఆసక్తిని చూపిస్తున్నారు. ఇక ఇదే కోవలో వివో కూడా మరో నూతన స్మార్ట్ ఫోన్‌ను భారత మార్కెట్‌లో లాంచ్ చేసింది. వై19ఎస్ 5జి పేరిట ఈ ఫోన్‌ను విడుదల చేశారు. వై సిరీస్‌లో వివో విడుదల చేసిన లేటెస్ట్ ఫోన్ ఇదే కావడం విశేషం. ఈ ఏడాది వై19ఇ 4జి పేరిట ఓ ఫోన్‌ను లాంచ్ చేయగా, ఇప్పుడు వై19ఎస్ 5జి ఫోన్‌ను రిలీజ్ చేశారు. ఈ ఫోన్‌లో పలు అద్భుతమైన ఫీచర్లను అందిస్తున్నారు. ధర కూడా చాలా తక్కువగానే ఉండడం విశేషం.భారీ బ్యాటరీ.వివో వై19ఎస్ 5జి ఫోన్‌లో 6.74 ఇంచుల డిస్‌ప్లేను ఏర్పాటు చేశారు. ఇది హెచ్‌డీ ప్లస్ రిజల్యూషన్‌ను, 90 హెడ్జ్ రిఫ్రెష్ రేట్‌ను కలిగి ఉంది. కనుక డిస్‌ప్లే క్వాలిటీగా ఉంటుందని చెప్పవచ్చు. అద్భుతమైన దృశ్యాలను డిస్‌ప్లేపై వీక్షించవచ్చు. ఈ ఫోన్‌లో ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఆక్టాకోర్ ప్రాసెసర్‌ను ఏర్పాటు చేశారు. 6జీబీ వరకు ర్యామ్ లభిస్తుంది. ర్యామ్‌ను అదనంగా మరో 6జీబీ వరకు వర్చువల్‌గా పెంచుకునే వీలు కల్పించారు. అందువల్ల ఫోన్ వేగవంతమైన ప్రదర్శనను ఇస్తుంది. ఇక ఈ ఫోన్‌లో ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టమ్ లభిస్తుంది. వెనుక వైపు 13 మెగాపిక్సల్ కెమెరాను ఇచ్చారు. ముందు వైపు 5 మెగాపిక్సల్ కెమెరా ఉంది. ఈ ఫోన్‌లో 6000ఎంఏహెచ్ భారీ కెపాసిటీ ఉన్న బ్యాటరీని ఏర్పాటు చేశారు. దీనికి 15 వాట్ల ఫాస్ట్ చార్జింగ్‌కు సపోర్ట్ లభిస్తుంది. అందువల్ల బ్యాటరీ వేగంగా చార్జింగ్ కూడా అవుతుంది.మిలిటరీ గ్రేడ్ క్వాలిటీ, వాటర్, డస్ట్ రెసిస్టెన్స్.ఈ ఫోన్‌ను 4జీబీ, 6జీబీ ర్యామ్, 64జీబీ, 128జీబీ స్టోరేజ్ ఆప్షన్లలో లాంచ్ చేశారు. మెమొరీని కార్డు ద్వారా 2టీబీ వరకు పెంచుకోవచ్చు. డ్యుయల్ సిమ్ వేసుకోవచ్చు. రెండు సిమ్ కార్డులు, ఒక మైక్రో ఎస్‌డీ కార్డుకు మొత్తం కలిపి 3 వేర్వేరు స్లాట్లను ఇచ్చారు. అందువల్ల ఇది హైబ్రిడ్ డ్యుయల్ సిమ్ స్లాట్ కాదు. ఫింగర్ ప్రింట్ సెన్సార్ పక్క భాగంలో ఉంటుంది. ఈ ఫోన్‌కు గాను మిలిటరీ గ్రేడ్ నాణ్యతను అందిస్తున్నారు. చాలా తక్కువ ధరలోనే ఈ ఫీచర్ లభిస్తున్న ఫోన్లలో ఇదొకటి కావడం విశేషం. అలాగే ఈ ఫోన్‌కు గాను ఐపీ64 డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెంట్ ఫీచర్ కూడా ఉండడం విశేషం. ఇందులో 5జి సేవలను ఉపయోగించుకోవచ్చు. డ్యుయల్ 4జి వీవోఎల్‌టీఈ ఫీచర్ కూడా లభిస్తుంది. డ్యుయల్ బ్యాండ్ వైఫై, బ్లూటూత్ 5.2, యూఎస్‌బీ టైప్ సి వంటి అదనపు సదుపాయాలను సైతం ఇందులో అందిస్తున్నారు.ధర వివరాలు.వివో వై19ఎస్ 5జి ఫోన్‌ను మేజస్టిక్ గ్రీన్, టైటానియం సిల్వర్ కలర్ ఆప్షన్లలో లాంచ్ చేశారు. ఈ ఫోన్‌కు చెందిన 4జీబీ ర్యామ్, 64జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.10,999 ఉండగా, 4జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.11,999గా ఉంది. అలాగే టాప్ ఎండ్ మోడల్ 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ వేరియెంట్ ధరను రూ.13,499గా నిర్ణయించారు. ఈ ఫోన్‌ను అన్ని ఆఫ్‌లైన్ స్టోర్స్‌తోపాటు పలు ఎంపిక చేసిన ఆన్‌లైన్ స్టోర్స్‌లోనూ విక్రయిస్తున్నారు.

## పాన్ లింక్ చేయకపోతే జనవరి నుంచి డీయాక్టివ్





**ముంబై,** దేశంలోని ప్రతి పన్ను చెల్లింపుదారుడికి పాన్ కార్డు అత్యంత కీలకం. పన్ను రిటర్నులు దాఖలు చేయడం, బ్యాంకు ఖాతాలు ప్రారంభించడం, పెద్ద మొత్తంలో లావాదేవీలు నిర్వహించడం వంటి అనేక ఆర్థిక కార్యక్రమాలకు పాన్ తప్పనిసరి.అయితే, పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడం ఇప్పటికీ పూర్తిచేయని వారు ఉన్నారు. ఇలాంటి వారు ఇక ఆలస్యం చేయకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాన్, ఆధార్‌లను లింక్ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే అనేకసార్లు సూచించింది. ఈ ప్రక్రియకు గడువును కూడా పలుమార్లు పొడిగించింది.ఇప్పుడు తాజా గడువు 2025 డిసెంబర్ 31 వరకు మాత్రమే ఉంది. ఈ తేదీ వరకు లింక్ చేయకపోతే, 2026 జనవరి 1 నుంచి మీ పాన్ కార్డు డీయాక్టివ్ అవుతుంది. దీంతో పన్ను, బ్యాంకింగ్, పెట్టుబడులకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు ఆగిపోవచ్చు.నిపుణులు చెబుతున్నట్లుం ఒక చిన్న నిర్లక్ష్యం మీ ప్రధాన ఆర్థిక ప్రణాళికలకు ఆటంకం కలిగించవచ్చు. కాబట్టి సమయానికి పాన్ ఆధార్ లింక్ ప్రక్రియ పూర్తిచేయడం మంచిది.మీ పాన్ ఆధార్ లింక్ స్థితి తెలుసుకోవాలంటే, ఆదాయపు పన్ను శాఖ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి "లింక్ ఆధార్ స్థితి" ఎంపికపై క్లిక్ చేయండి. పాన్, ఆధార్ నంబర్లను నమోదు చేసిన వెంటనే లింక్ వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి.ముఖ్యమైన ఈ పని కొద్ది నిమిషాల వ్యవధిలోనే పూర్తవుతుంది. ఇప్పుడే లింక్ చేసి భవిష్యత్ ఇబ్బందులను నివారించండి.

# హర్మన్‌ప్రీత్ సేనకు బీసీసీఐ బహుమతి




**ముంబై,** ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌ను సాధించి సుదీర్ఘ భారత క్రికెట్ చరిత్రలో సువర్ణ అధ్యాయం లిఖించింది హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ఉమెన్ ఇన్ బ్లూ జట్టు. ఈ విజయంపై బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై విజయం సాధించిన టీమ్ ఇండియాకు రూ.51 కోట్లు బహుమతిగా అందజేస్తున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మహిళల వన్డే ప్రపంచకప్‌ను స్వదేశంలోనే భారత్ సొంతం చేసుకుంది. ఆదివారం సుమారు 40 వేల మంది అభిమానుల సమక్షంలో నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి కొత్త చరిత్ర సృష్టించింది. భారత్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని చేధించే క్రమంలో సౌతాఫ్రికా జట్టు 45.3 ఓవర్లలో 246 పరుగులకే ఆలౌటైంది.సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ (101బీ 98 బంతుల్లో, 11 ఫోర్లు, 1 సిక్స్) అద్భుత శతకంతో పోరాడినా, ఇతర బ్యాటర్లు విఫలమవడం జట్టును కాపాడలేదు. బ్యాట్‌తో అద్భుతంగా ఆడిన దీప్తి శర్మ బంతితోనూ (5 వికెట్లు 39 పరుగులకు) రాణించి సఫారీ జట్టును కట్టడి చేసింది.టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు సాధించింది. షెఫాలీ వర్మ (87బీ 78 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (58బీ 58 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45బీ 58 బంతుల్లో, 8 ఫోర్లు) అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా షెఫాలీ వర్మ నిలిచింది. టోర్నీలో 215 పరుగులు, 22 వికెట్లతో దీప్తి శర్మ 'మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు గెలుచుకుంది.ప్రైజ్‌మనీ వివరాలు విజేత భారత్ జట్టు 44 లక్షల 80 వేల డాలర్లు (రూ.39 కోట్లు 80 లక్షలు)రన్నరప్ దక్షిణాఫ్రికా 22 లక్షల 40 వేల డాలర్లు (రూ.19 కోట్లు 90 లక్షలు)సెమీఫైనల్ జట్లు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ చెరో 11 లక్షల 20 వేల డాలర్లు (రూ.9 కోట్లు 94 లక్షలు)ఐదో, ఆరవ స్థానాల్లో శ్రీలంక, న్యూజిలాండ్ చెరో 7 లక్షల డాలర్లు (రూ.6 కోట్లు 21 లక్షలు)ఏడో, ఎనిమిదో స్థానాల్లో బంగ్లాదేశ్, పాకిస్థాన్ చెరో 2 లక్షల 80 వేల డాలర్లు (రూ.2 కోట్లు 48 లక్షలు)అలాగే ప్రపంచకప్‌లో పాల్గొన్న ఎనిమిది జట్లకు గ్యారంటీ మనీగా చెరో 2 లక్షల 50 వేల డాలర్లు (రూ.2 కోట్లు 22 లక్షలు) లభించాయి. లీగ్ దశలో సాధించిన ప్రతి విజయానికి 34 వేల 314 డాలర్లు (రూ.30 లక్షల 47 వేలు) చొప్పున బహుమతిగా అందాయి.

# భారత మహిళా జట్టుకు గ్లోబల్ కంపెనీల అభినందనలు



**ముంబై,** 2025 మహిళల ప్రపంచకప్‌లో విజయం సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టును ప్రపంచ టెక్ దిగ్గజాలు అభినందించాయి. క్రీడల్లో ఇదొక చారిత్రాత్మక క్షణమని పేర్కొన్నాయి. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ 1983, 2011 ప్రపంచకప్ విజయాలను గుర్తుకు తెచ్చిందని గూగుల్ అధిపతి సుందర్ పిచాయ్ అన్నారు. ఫైనల్‌పై స్పందించిన ఆయన "ఇది ఉత్కంఠభరితమైన మహిళల ప్రపంచకప్ ఫైనల్. నిజంగా 1983, 2011 విజయాలను గుర్తు చేసింది. టీమ్ఇండియాకు హృదయపూర్వక అభినందనలు. ఈ విజయం ఒక కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తుంది. దక్షిణాఫ్రికా కూడా అద్భుతంగా ఆడింది" అని పేర్కొన్నారు.అటు మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల కూడా భారత జట్టును ప్రశంసించారు. "దీంతో క్రీడా చరిత్రలో కొత్త అధ్యాయాలు లిఖించబడ్డాయి. అడ్డంకులు బద్దలయ్యాయి. దిగ్గజాలు జన్మించాయి. ఉమెన్ ఇన్ బ్లూ ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్లు. తొలి ఫైనల్ ఆడిన దక్షిణాఫ్రికాకు కూడా ఇది గౌరవకరం. మహిళా క్రికెట్‌కు ఇది చారిత్రాత్మక రోజు" అని సత్య నాదెళ్ల అన్నారు.

# 'వరల్డ్ కప్ టీమ్'లో ఆ నలుగురు ఓపెనర్‌గా మంధాన..!



**ముంబై,** వన్డే ప్రపంచకప్‌లో తడబాటు నుంచి గొప్పగా పుంజుకొన్న భారత జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. భావి తరాలకు స్ఫూర్తినిచ్చే విజయంతో మహిళా క్రికెట్ చరిత్రలో కొత్త చరిత్రను సృష్టించింది. దశాబ్దాల కలను సాకారం చేసుకునేందుకు మైదానంలో సర్వశక్తులు ఒడ్డిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. విజయంతో మెగా టోర్నీకి వీడ్కోలు పలికింది. ఈ పదమూడో సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేసిన నలుగురు భారత క్రికెటర్లు వరల్డ్ కప్ టీమ్ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ లో చోటు దక్కించుకున్నారు.క్రీడాభిమానులను అలరించిన వన్డే ప్రపంచకప్ ముగియడంతో ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో జట్టును ప్రకటించింది. ఇందులో భారత్ నుంచి నలుగురు, రన్నరప్ దక్షిణాఫ్రికా జట్టు నుంచి ముగ్గురు ఎంపికవ్వగా.. ఆస్ట్రేలియా జట్టులోని ముగ్గురు, ఇంగ్లండ్ నుంచి ఒకరికి చోటు లభించింది. టీమిండియా టీమిండియా విజేతగా నిలవడంలో కీలకమైన స్మృతి మంధాన ఓపెనర్‌గా, మిడిలార్డర్ బ్యాటర్‌గా జెమీమా రోడ్రిగ్స్, వికెట్ కీపర్‌గా రీచా ఘోష్.. స్పిన్ ఆల్‌రౌండర్‌గా దీప్తి శర్మలు ఎంపికయ్యారు.మెగా టోర్నీలో నాకౌట్స్‌లో శతకాలతో రెచ్చిపోయిన లారా వొల్వార్డ్ కెప్టెన్, ఓపెనర్‌గా సెలెక్ట్ అయింది. రెండు సెంచరీలు బాదిన అష్ గార్డ్‌నర్, సథర్‌లాండ్, అలనా కింగ్(ఆస్ట్రేలియా), సోఫీ ఎకిల్‌స్టోన్(ఇంగ్లండ్)లు తుది జట్టులో నిలిచారు. వరల్డ్ కప్‌తో వన్డేలకు వీడ్కోలు పలికిన న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డెవినె పన్నెండో ప్లేయర్‌గా ఎంపికైంది. వన్డే వరల్డ్ కప్ టీమ్: స్మృతి మంధాన, లారా వొల్వార్డ్(కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, మరిజానే కాప్, అనబెల్ సథర్‌లాండ్, అష్ గార్డ్‌నర్, రీచా ఘోష్(వికెట్ కీపర్), నడినే డీక్లెర్క్, దీప్తి శర్మ, అలనా కింగ్, సోఫీ ఎకిల్‌స్టోన్. 12వ ప్లేయర్ సోఫీ డెవినె.

# జగజ్జేత భారత్ తొలి వన్డే ప్రపంచకప్ విజయం




**-ఫైనల్లో దక్షిణాఫ్రికాపై అద్భుత విజయం...**
**-అదరగొట్టిన షెఫాలీవర్మ, దీప్తిశర్మ...**
**-వోల్వార్డ్ సెంచరీ పోరాటం వృథా...**

**ముంబై,** భారత క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టం నమోదు అయింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వన్డే ప్రపంచకప్ ట్రోఫీ ఎట్టకేలకు భారత్ దక్కించుకుంది. స్వదేశంలో నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికాపై ఫైనల్లో గెలిచి, టీమ్ ఇండియా జగజ్జేతగా నిలిచింది. షెఫాలీ వర్మ, దీప్తి శర్మ అర్ధశతకాలతో భారత్ భారీ స్కోరు సాధించగా, సఫారీ కెప్టెన్ లారా వోల్వార్డ్ సెంచరీ పోరాటం వృథా అయింది. బంతితో దీప్తి శర్మ ఐదు వికెట్లు తీయడంతో దక్షిణాఫ్రికా ఓటమి పాలైంది. కోట్లాది భారతీయుల కలను సాకారం చేస్తూ మహిళామణులు మువ్వన్నెల పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించారు.ఆదివారం నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ఉమెన్ ఇన్ బ్లూ 52 పరుగుల తేడాతో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. భారత్ నిర్దేశించిన 299 పరుగుల లక్ష్యాన్ని చేధించడంలో సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకే ఆలౌటైంది. లారా వోల్వార్డ్ (101 98 బంతుల్లో, 11 ఫోర్లు, 1 సిక్స్) అద్భుతంగా పోరాడినా, మిగిలిన బ్యాటర్లు విఫలమవడంతో జట్టు ఓటమిని తప్పించుకోలేకపోయింది.టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు సాధించింది. షెఫాలీ వర్మ (87 78 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (58 58 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45 58 బంతుల్లో, 8 ఫోర్లు) రాణించారు. మ్యాచ్ ఉత్తమ ఆటగాడిగా షెఫాలీ వర్మ నిలిచింది. టోర్నీలో 215 పరుగులు, 22 వికెట్లతో దీప్తి శర్మ టోర్నీ ఉత్తమ ఆటగాడిగా ఎంపికైంది.షెఫాలీ దూకుడు నాకౌట్ దశలో జట్టులోకి వచ్చిన షెఫాలీ కీలక మ్యాచ్‌లో దూకుడుగా ఆడి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంది. స్మృతి మంధానతో తొలి వికెట్‌కు 104 పరుగులు జోడించి బలమైన పునాది వేసింది. అర్ధశతకం పూర్తిచేసిన అనంతరం 28వ ఓవర్లో ఔటైన ఆమె ఇన్నింగ్స్ జట్టుకు దిశానిర్దేశం చేసింది.వోల్వార్డ్ పోరాటం సఫారీ జట్టు కెప్టెన్ లారా వోల్వార్డ్ అద్భుత శతకంతో ఆకట్టుకుంది. కానీ ఆమె పోరాటానికి తోడుగా మిగిలిన బ్యాటర్లు నిలువలేకపోవడంతో సౌతాఫ్రికా చేతులెత్తేసింది. రాధా యాదవ్, షెఫాలీ, దీప్తి బౌలింగ్‌లో వికెట్లు తీసి భారత్‌ను విజయ మార్గంలో నడిపించారు.దీప్తి మ్యాజిక్ భారత బౌలర్ దీప్తి శర్మ 5 వికెట్లు తీయడం ద్వారా మ్యాచ్‌ను పూర్తిగా భారత్ వైపు తిప్పింది. లారా వోల్వార్డ్, ట్రయాన్, డెర్క్‌సెన్ వంటి కీలక బ్యాటర్లను ఔట్ చేసి ప్రత్యర్థి ఆశలను ఛిద్రం చేసింది.కలల కప్ సొంతం భారత మహిళల జట్టు తొలిసారి ఐసీసీ వన్డే ప్రపంచకప్ గెలుచుకోవడం చరిత్రాత్మక ఘట్టం. అబ్బాయిల విజయాల తరహాలో అమ్మాయిలు కూడా ప్రపంచాన్ని జయించి భారత క్రీడా చరిత్రలో సువర్ణ అధ్యాయం లిఖించారు. సొంత గడ్డపై సాధించిన ఈ విజయం వారికి మాత్రమే కాకుండా మొత్తం దేశానికి గర్వకారణం అయింది.ఏడాది క్రితం అబ్బాయిలు సఫారీలను ఓడించి టీ20 ప్రపంచకప్ గెలిచిన సందర్భం గుర్తుచేసేలా మహిళామణులు వన్డేలో అదే ప్రతాపాన్ని ప్రదర్శించారు. ఇంతకుముందు రెండు సార్లు చేజారిన వన్డే కప్‌ను మూడో ప్రయత్నంలో కైవసం చేసుకున్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలోని ఈ జట్టు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బలమైన జట్లను ఓడించి టైటిల్ దక్కించుకుంది.ప్రయాణం విజయ కథనంటోర్నీని శ్రీలంకపై ఘన విజయం సాధిస్తూ ప్రారంభించిన భారత్ పాకిస్థాన్‌ను చిత్తు చేసి ఊపందుకుంది. మధ్యలో మూడు ఓటములతో వెనకబడినా, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌పై గెలిచి సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీస్‌లో ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై గెలిచి చరిత్ర సృష్టించింది. ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీక రావల్ మంచి ఆరంభాలు అందించగా, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్, దీప్తి శర్మ, రీచా ఘోష్ కీలక పాత్ర పోషించారు. బౌలింగ్‌లో క్రాంతిగౌడ్, రేణుకా ఠాకూర్, శ్రీచరణి, దీప్తి శర్మ వికెట్ల వేట కొనసాగించారు.భారత మహిళల జట్టు ఏ ఫార్మాట్‌లో అయినా ఐసీసీ ట్రోఫీ గెలుచుకోవడం ఇదే మొదటిసారి. ఈ విజయంతో భారత క్రికెట్ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.

# రోహిత్ శర్మ ఎమోషనల్...



**-మహిళల జట్టు విజయంపై ఆనందభాష్పాలు...**

**ముంబై,** భారత మహిళల క్రికెట్ చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం లిఖించబడింది. నవి ముంబయి డీవై పాటిల్ స్టేడియంలో దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించి భారత మహిళా జట్టు తొలి వన్డే ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఈ చారిత్రాత్మక క్షణాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భావోద్వేగానికి గురయ్యారు. మహిళల జట్టు విజయం క్షణంలో ఆయన కళ్లలో ఆనందభాష్పాలు కదిలాయి. చప్పట్లు కొడుతూ నిలబడ్డ ఆయన దృశ్యం ప్రతి భారతీయుడి హృదయాన్ని తాకింది. అభిమానులు సోషల్ మీడియాలో "ఇది ఒక ఛాంపియన్ నుంచి మరో ఛాంపియన్‌కు దక్కిన గౌరవం" అంటూ స్పందిస్తున్నారు.భారత క్రికెట్ చరిత్రలో మరచిపోలేని రాత్రి అది. డీవై పాటిల్ స్టేడియం నిండా ప్రేక్షకులు "ఇండియా.. ఇండియా" అంటూ నినదించారు. హర్మన్‌ప్రీత్ సేన 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలిచి చరిత్ర సృష్టించింది. దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. ఆ ఉత్సాహ తరుణంలో ప్రేక్షకుల మధ్య రోహిత్ శర్మ కళ్లల్లో మెరిసిన గర్వం, ఆనందం, కన్నీటి తడితో చప్పట్లు కొడుతున్న ఆ క్షణం ప్రతి భారతీయుడి హృదయాన్ని కదిలించింది.2024లో పురుషుల టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీని భారత్‌కు అందించిన కెప్టెన్ రోహిత్ శర్మ ఆ సాయంత్రం ప్రత్యేక అతిథిగా స్టేడియంలో హాజరయ్యాడు. మ్యాచ్ మొత్తం అయ్యేవరకూ ఆయన కళ్లు మైదానంపైనే నిలిచాయి. షఫాలీ వర్మ అద్భుత బౌండరీలు కొట్టినప్పుడు చిరునవ్వులు చిందించాడు. దీప్తి శర్మ కీలక ఇన్నింగ్స్ ఆడినప్పుడు ప్రశంసగా తల ఊపాడు. కానీ చివరి క్షణంలో దీప్తి ఆఖరి వికెట్ పడగొట్టగానే రోహిత్ లేచి నిలబడి గట్టిగా చప్పట్లు కొట్టాడు. ఆ క్షణంలో ఆయన కళ్లలో తడి మెరిసింది.అది కేవలం ఆనందం కాదు ఎ అది ఒక ఛాంపియన్ నుంచి మరో ఛాంపియన్‌కు ఇచ్చిన గౌరవప్రదమైన నివాళి. "రోహిత్ శర్మకు మాత్రమే తెలుసు.. ఒక ఛాంపియన్ మరో ఛాంపియన్‌ను ఎలా అభినందించాలో" అంటూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. రోహిత్ చూపిన ఆ స్పందన కేవలం ఆటగాడిగా కాకుండా భారత క్రికెట్ గర్వంగా నిలిచింది.ఈ విజయం కేవలం హర్మన్‌ప్రీత్ కౌర్ జట్టుకే కాదు, మొత్తం భారత క్రికెట్‌కే ఒక గర్వకారణం. 2005, 2017లో చేదు అనుభవాల తరువాత 2025లో ఈ విజయం మహిళా జట్టు పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసానికి నిదర్శనం. నవి ముంబై వెలుగుల్లో రోహిత్ శర్మ కన్నీటి తడితో చప్పట్లు కొడుతూ నిలబడ్డ ఆ క్షణం భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోనుంది.రోహిత్ శర్మ డీవై పాటిల్ స్టేడియంలో నేరుగా మ్యాచ్ వీక్షిస్తే, ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న పురుషుల జట్టు ఆటగాళ్లు టీవీల ముందు కూర్చొని మ్యాచ్‌ను చూశారు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు మిగతా ఆటగాళ్లంతా మహిళా జట్టు విజయాన్ని ఆస్వాదించారు.తొలిసారి వన్డే ప్రపంచకప్‌ను ముద్దాడిన భారత మహిళా క్రికెటర్లకు దేశవ్యాప్తంగా శుభాకాంక్షల వెల్లువ పొంగిపోతోంది. ఇది కేవలం ఒక ట్రోఫీ కాదు, భారత మహిళా క్రీడాకారిణుల కలల ఫలితం. ఆ కలను నిజం చేస్తూ ప్రపంచం ముందర తలెత్తి నిలిచిన భారత మహిళా జట్టు.. భారత క్రికెట్ గర్వకారణంగా నిలిచింది.

## రాజమౌళి ట్విస్ట్‌తో మహేష్ ఫ్యాన్స్ కన్ఫ్యూజ్



**హైదరాబాద్,**సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం "SSMB29"పై సినీప్రపంచం అంతా ఉత్కంఠతో ఎదురు చూస్తోంది. గత రెండు సంవత్సరాలుగా ఈ సినిమా చుట్టూ అంచనాలు, ఊహాగానాలు గాలిలో తేలుతూనే ఉన్నాయి. అయితే దర్శకుడు రాజమౌళి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి అప్డేట్ ఇవ్వకపోవడంతో అభిమానుల్లో ఆసక్తి మరింతగా పెరిగింది. అప్పుడప్పుడు "షూటింగ్ కొనసాగుతోంది" అనే వార్తలు మాత్రమే బయటకు వస్తున్నాయి. లీకైన కొన్ని వీడియోల్లో మహేష్ లుక్ చూసి అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా టైటిల్ గురించి కూడా పెద్ద చర్చే నడుస్తోంది. మొదట "గరుడ" అనే పేరు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టినా, అది తప్పు సమాచారం అని తేలింది. తరువాత "వారణాసి" అనే టైటిల్‌ను సినిమా బృందం రిజిస్టర్ చేసుకుందన్న వార్తలతో అభిమానులు హంగామా చేశారు. ఫ్యాన్ మేడ్ పోస్టర్లు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక ఇటీవల మహేష్ బాబు, రాజమౌళి, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల మధ్య ట్విట్టర్‌లో జరిగిన సంభాషణ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. దాంతో ఈరోజు టైటిల్ రివీల్ ఉ ంటుందని ఫ్యాన్స్ ఊహించారు. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా టైటిల్‌ను నవంబర్ 15న జరగనున్న "గ్లోబ్ ట్రోటర్" ఈవెంట్‌లో ప్రకటించనున్నారని తెలుస్తోంది. అయితే అభిమానులు ఆశించిన "వారణాసి" టైటిల్‌పై మరో ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. తాజాగా అదే పేరుతో ఓ చిన్న తెలుగు సినిమా టైటిల్ పోస్టర్ విడుదల కావడంతో, మహేష్ రాజమౌళి చిత్రం పేరు "వారణాసి" కాదని స్పష్టమైంది. దీంతో అభిమానులు కొంత రిలాక్స్ అయ్యారు. ఇప్పుడు అందరి దృష్టి నవంబర్ 15న జరగనున్న "గ్లోబ్ ట్రోటర్" ఈవెంట్‌పైనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ అడ్వెంచర్ ప్రాజెక్ట్‌కు రాజమౌళి ఏ టైటిల్ ఎంచుకుంటారన్నదే ఫిల్మ్ ఇండస్ట్రీలో పెద్ద చర్చగా మారింది. మహేష్ కెరీర్‌లోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవబోతున్న "SSMB29"పై అభిమానులు, సినీ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

## కన్నడ బాక్సాఫీస్ కొత్త చరిత్ర...



**–'కాంతార: చాప్టర్ 1'తో కేజీఎఫ్ 2 రికార్డులు బద్దలయ్యాయి!**

**హైదరాబాద్,**కన్నడ సినీ పరిశ్రమలో మరో కొత్త రికార్డు సృష్టించారు రిషబ్ శెట్టి. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన పౌరాణిక యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాంతార: చాప్టర్ 1' దసరా కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్‌గా మారింది. విడుదలైన మొదటి వారం నుంచే అన్ని భాషల్లో హౌస్‌ఫుల్ షోలు నడుస్తుండగా, థియేటర్లలో ఘన విజయాన్ని అందుకుంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'కాంతార: చాప్టర్ 1' ప్రపంచవ్యాప్తంగా రూ. 850 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఇందులో కర్ణాటకలోనే రూ. 250 కోట్లకు పైగా వసూళ్లతో ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. హిందీ వెర్షన్‌లో రూ. 212 కోట్లు, తెలుగు వెర్షన్‌లో రూ. 100 కోట్లకు పైగా రాబట్టినట్లు సమాచారం. 2022లో విడుదలైన 'కేజీఎఫ్ చాప్టర్ 2' రూ. 183 కోట్లతో కర్ణాటక బాక్సాఫీస్‌లో అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు ఆ రికార్డును 'కాంతార: చాప్టర్ 1' అధిగమించింది. ఈ విజయంతో రిషబ్ శెట్టి కన్నడ సినిమా చరిత్రలో కొత్త అధ్యాయం రాశారు. 'కేజీఎఫ్ 2' రూ. 1,200 కోట్ల వసూళ్లతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, 'కాంతార: చాప్టర్ 1' రూ. 850 కోట్ల గ్రాస్‌తో రెండో స్థానాన్ని దక్కించుకుంది. సోషల్ మీడియాలో అభిమానులు రిషబ్ శెట్టిని "కన్నడ బాహుబలి"గా సంబోధిస్తున్నారు. దర్శకుడిగా, నటుడిగా మరోసారి తన ప్రతిభను నిరూపించుకున్న రిషబ్ శెట్టి పేరు ఇప్పుడు గ్లోబల్ స్థాయిలో మార్మోగుతోంది. మొత్తంగా, 'కాంతార: చాప్టర్ 1' విజయంతో కర్ణాటక బాక్సాఫీస్ చరిత్ర కొత్త మలుపు తిరిగింది.


## ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' రెండు భాగాలుగా





**హైదరాబాద్,** మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ "డ్రాగన్"పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే రెండు షెడ్యూళ్లు పూర్తి చేసుకుంది. షూటింగ్ ఔట్‌పుట్ లీక్ కావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఆసక్తి నెలకొంది. మొదట ఈ సినిమాను ఒకే భాగంగా తెరకెక్కించాలని అనుకున్న మేకర్స్, ఇప్పుడు కథా బలం దృష్ట్యా "డ్రాగన్"ను రెండు భాగాలుగా తెరకెక్కించాలనే నిర్ణయం తీసుకున్నారని సమాచారం. కథలో ఉన్న కంటెంట్ విశాలతను దృష్టిలో ఉంచుకుని, రెండు భాగాలుగా తెరకెక్కినా సినిమాకు ఎలాంటి నష్టం ఉండదని యూనిట్ భావిస్తోంది. ప్రశాంత్ నీల్‌కి రెండు పార్ట్ సినిమాలపై ప్రత్యేక నైపుణ్యం ఉన్న సంగతి తెలిసిందే. ఆయన తెరకెక్కించిన "కేజీఎఫ్" రెండు భాగాలుగా వస్తూ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించింది. ఆ తర్వాత ప్రభాస్‌తో చేసిన "సలార్ పార్ట్ 1: సీజ్ ఫైర్" మంచి హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం "సలార్ 2: శౌర్యాంగ పర్వం" సిద్ధమవుతుండగా, ఇప్పుడు ఎన్టీఆర్‌తో వస్తున్న "డ్రాగన్" కూడా రెండు భాగాలుగా ఒకేసారి షూట్ జరిపి, తక్కువ గ్యాప్‌తో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇక సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర కథలో కీలకమైన మలుపుగా నిలుస్తుందని సమాచారం. ఎన్టీఆర్ ఫ్యాన్స్ కోసం ఈ సినిమా నిజంగా డబుల్ ట్రీట్‌గా నిలవనుందని యూనిట్ చెబుతోంది. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ కోసం సరైన సమయాన్ని చూసి ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, స్టైలిష్ యాక్షన్ సన్నివేశాలతో నిండిన "డ్రాగన్" విడుదలయ్యే సమయానికి పాన్ ఇండియా స్థాయిలో భారీ హంగామా సృష్టించబోతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న "డ్రాగన్" రెండు భాగాలుగా రూపొందుతుండటం ఫ్యాన్స్‌కి డబుల్ ఫీస్ట్‌గా మారనుంది.

## చేవెళ్ల ప్రమాదం చైతూ మూవీ వాయిదా






**హైదరాబాద్,** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రాష్ట్రాన్ని షాక్‌కు గురి చేసింది. మీర్జాగూడ వద్ద హైదరాబాద్%–%బీజాపూర్ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు, టిప్పర్ లారీ ఢీకొనడంతో 24 మంది దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో టిప్పర్ డ్రైవర్‌తో పాటు బస్సులో ప్రయాణిస్తున్న 23 మంది ఉన్నారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. తాండూరు నుంచి తెల్లవారుజామున 4.45 గంటలకు హైదరాబాద్ వైపు బయలుదేరిన ఆర్టీసీ బస్సును, కంకర లోడ్‌తో ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీ అతివేగంగా ఢీకొట్టింది. లారీ వేగం అదుపు తప్పడంతో బస్సు కుడివైపున చీల్చుకుంటూ వెళ్లింది. దాంతో దాదాపు 15 20 టన్నుల కంకర బస్సులో పడిపోయి కుడివైపు సీట్లలో కూర్చున్న ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఎడమవైపు కూర్చున్న కొందరు ప్రయాణికులు మాత్రం గాయాలతో బయటపడ్డారు. వారిని పోలీసులు జేసీబీల సాయంతో కంకరను తొలగించి రక్షించారు. గాయపడిన వారిని ముందుగా చేవెళ్ల ఆసుపత్రికి తరలించి, పరిస్థితి విషమంగా ఉన్న వారిని నిమ్స్, గాంధీ ఆసుపత్రులకు తరలించారు. ప్రాథమిక దర్యాప్తులో టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణమని పోలీసులు గుర్తించారు. అతివేగం వల్ల వాహనం నియంత్రణ తప్పిందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదంపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇక ఈ దుర్ఘటన నేపథ్యంలో హీరో నాగ చైతన్య బృందం సానుభూతి ప్రకటించింది. చేవెళ్ల ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఈ రోజు విడుదల చేయాల్సిన మూవీ అప్‌డేట్‌ను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు విడుదల కావాల్సిన పోస్టర్‌ను రేపు విడుదల చేస్తామని బృందం ప్రకటించింది. ఈ చిత్రాన్ని సెన్సేషనల్ హిట్ విరూపాక్ష ఫేమ్ దర్శకుడు కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్నారు. మైథలాజికల్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. నాగ చైతన్య అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com